
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



సురేష్ కమ్యూనికేషన్స్ CSC
పాన్ కార్డు, పాస్‌పోర్టు
ఎ.ఎస్.యం రిజిస్ట్రేషన్, & రెన్యూవల్
డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ బుకింగ్స్
రైల్వే టికెట్లు బస్ టిక్కెట్లు రిజర్వేషన్
మనీ ట్రాన్స్‌ఫర్, మనీ విత్‌డ్రా
బైక్, కారు, ఆటో, ఇన్సూరెన్స్
ఆర్.టి.ఎ సర్వీసెస్
ఆన్‌లైన్ జాబ్ & ఎగ్జామ్ అప్లికేషన్స్
బి.యస్.యం, బి.ఎస్సీ
లైఫ్ సర్టిఫికెట్లు
డోర్ నెం. 14-5-16, లేపాక్షి ఎదురుగా, గాంధీనగర్, విజయవాడ - 03




| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 127 | ది. 20-8-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 127 | Date : 20-8-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


# గ్రూప్1 పరీక్షలో చరిత్రలో చూడని అక్రమాలు

- బరితెగించి గ్రూప్ 1 నియామకాల్లో అవకతవకలు
- ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, ప్లంబర్లతో జవాబు పత్రాల మూల్యాంకనం
- ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి అభ్యర్థుల జవాబు పత్రాలు
- 84 రోజుల పాటు హాయ్‌లాండ్‌లో పేపర్లు..నిబంధనలకు తిలోదకాలు
- సీఎం సీట్లో కూర్చుని నేరాలు చేసిన వ్యక్తి నేడు సమాధానం చెప్పేందుకు సభకు రాలేదు
- భవిష్యత్తులో ఇలాంటి అవకతవకలకు తావులేకుండా ఏపీపీఎస్సీ ప్రక్షాళన
- గత ప్రభుత్వ హయాంలో గ్రూప్ 1 అక్రమాలపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్--1 పరీక్షల్లో ఊహకు కూడా అందని స్థాయిలో అక్రమాలు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోపించారు. గత పాలకులు బరితెగించి అక్రమాలకు పాల్పడ్డారని.. రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించాల్సిన గ్రూప్ 1 సర్వీసు అభ్యర్ధుల నియామకాల్లో అవకతవకలకు పాల్పడ్డారని అన్నారు. ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, సెక్యూరిటీ గార్డులతో జవాబు పత్రాల మూల్యాంకనం చేయించారని శాసనసభకు తెలియచేశారు. 344 నిబంధన కింద శాసనసభలో చేపట్టిన ప్రత్యేక చర్చలో ఆయన ఈ అంశాలను ప్రస్తావించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 315 ప్రకారం ఏర్పడిన ఏపీపీఎస్సీ రాష్ట్రానికి కీలకమైన అధికారులను ఎంపిక చేసే సంస్థ అని..దాని విశ్వసనీయతను దెబ్బతీసేలా గత ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో సీఎం సీట్లో కూర్చుని నేరాలు చేసిన వ్యక్తి నేడు వాటిపై ప్రజలకు సమాధానం చెప్పేందుకు శాసనసభకు రాలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆక్షేపించారు. ఎదురు దాడి చేసేందుకు 24 గంటలూ కుట్రలు చేయటం కాదని బాధ్యతాయుతంగా జవాబు చెప్పాలని సవాలు చేశారు.

**కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోలేదు..** 2018లో జారీ చేసిన గ్రూప్--1 నోటిఫికేషన్‌కు 1.14 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 325 మందిని షార్ట్‌లిస్ట్ చేశారని. ఎంతో శ్రమించి అభ్యర్థులు ఉద్యోగాలు సాధించుకునే ఈ పరీక్షల నిర్వహణలో నిబంధనలను పూర్తిగా విస్మరించారని సీఎం అన్నారు. పదో తరగతి పరీక్షల జవాబు పత్రాలను సైతం అత్యంత భద్రత మధ్య పోలీసు ఎస్కార్టుతో తరలిస్తామని, అలాంటిది రాష్ట్రాన్ని పాలించే అధికారులను ఎంపిక చేసే గ్రూప్--1 పరీక్షల జవాబు పత్రాల విషయంలో భద్రతను గాలికి వదిలేసి ఇష్టానుసారం వ్యవహరించారన్నారు. డిజిటల్ మూల్యాంకనాన్ని పక్కనపెట్టి మాన్యువల్ ఎవాల్యుయేషన్ చేయాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ కోర్టును తప్పు దోవ పట్టించేలా అఫిడవిట్లు దాఖలు చేశారని చంద్రబాబు అన్నారు. కోర్టు ఆదేశాల తర్వాత సరిదిద్దుకోవాల్సింది పోయి హాయ్‌లాండ్‌లో మూల్యాంకనం కోసం



రూ.1.19 కోట్ల విలువైన పనులకు ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. ఒకవైపు కోర్టు ఆదేశాలు ఉండగానే ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ నియామకాలు కూడా చేపట్టారని తెలిపారు. హైకోర్టు ఈ వ్యవహారంపై విచారణ జరిపి విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు.

**ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, ప్లంబర్లతో పేపర్లు దిద్దించారు..** గ్రూప్--1 వంటి అత్యున్నత స్థాయి ఉద్యోగాలకు అభ్యర్థులు రాసిన పరీక్షా పత్రాలను అర్హత లేని ప్రైవేటు వ్యక్తులతో దిద్దించారని సీఎం మండిపడ్డారు. ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, ప్లంబర్లు, సెక్యూరిటీ గార్డులు, గృహిణులు, నిరుద్యోగులు, సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లు, ల్యాబ్ టెక్నీషియన్లతో జవాబు పత్రాల మూల్యాంకనం చేయించారని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, హెచ్‌ఓడీలు వంటి నిపుణులు చేయాల్సిన మూల్యాంకనాన్ని టీచర్లు, లెక్చరర్లు, ఇతర అనర్హులతో చేయించడం తీవ్ర ఉల్లంఘన అని అన్నారు. మొత్తం 158 మంది ప్యానల్‌ను ఎంపిక చేసి అందులో 72 మందికి మూల్యాంకన బాధ్యతలు అప్పగించారని, వారిలో 25 మంది అనధికారికంగా నియమించిన వారేనని చంద్రబాబు తెలిపారు. మరో 66 మంది ఎవాల్యుయేటర్లు అనధికారికంగా పరీక్ష పత్రాలు దిద్దారని ఆరోపించారు. ప్రైవేటు వ్యక్తుల ల్యాప్‌టాప్‌లకు పరీక్షా మూల్యాంకన వివరాలను పంపించారని, పీడీఎఫ్ జవాబు పత్రాలను ప్రైవేటు ఈ-మెయిళ్లు, గూగుల్ డ్రైవ్, వాట్సప్ ద్వారా పంపించారని చెప్పారు. ఏపీపీఎస్సీ స్ట్రాంగ్ రూమ్ నుంచి జవాబు పత్రాలను అనధికారికంగా తరలించి 84 రోజుల పాటు హాయ్‌లాండ్‌లో ఉంచారని సీఎం తెలిపారు. మొదట హైదరాబాద్‌లో, ఆ తర్వాత హాయ్‌లాండ్‌లో మూల్యాంకనం నిర్వహించారని చెప్పారు. హాయ్‌లాండ్‌లో మూల్యాంకనం జరగలేదని హైకోర్టుకు అఫిడవిట్ ఇచ్చిన సమయంలోనే లాజిస్టిక్స్ కోసం రూ.1.14 కోట్లు ఖర్చు చేశారని పేర్కొన్నారు.


**డూప్లికేట్ ఓఎంఆర్ స్లిప్పులు..** కొత్త చైర్మన్‌గా గౌతమ్ సవాంగ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మాన్యువల్ ఎవాల్యుయేషన్‌కు ఆదేశాలు ఇచ్చారని చంద్రబాబు తెలిపారు. 49 వేల డూప్లికేట్ ఓఎంఆర్ స్లిప్‌లు ముద్రించినట్లు చెప్పారు. జవాబు పత్రాల్లో వేర్వేరు రాతలు, మార్పులు, చేర్పులు, ఓవర్‌రైటింగ్‌లు గుర్తించారని తెలిపారు. 734 ఓఎంఆర్ స్లిప్‌లలో 718 స్లిప్‌లలో మార్పులు జరిగినట్లు వెల్లడించారు. 21 స్లిప్‌లపై ఎలాంటి సంతకాలు లేకపోవడం అక్రమాల తీవ్రతకు నిదర్శనమన్నారు. గ్రూప్--1 పరీక్ష రాసిన ఒక అభ్యర్థినే అదే పరీక్షకు ఎవాల్యుయేషన్ ఎగ్జామినర్‌గా నియమించడం మరింత దారుణమని సీఎం అన్నారు. ఎగ్జామినర్ల జాబితాలను వాట్సప్, టెలిగ్రామ్ గ్రూపుల్లో పెట్టారని తెలిపారు. మూల్యాంకనం జరిగే హాల్లో 17 రోజుల పాటు సీసీ కెమెరాలు లేకపోవడం, మొబైల్ ఫోన్లను అనుమతించడం వంటి దారుణాలు చోటుచేసుకున్నాయని చెప్పారు. ఏపీపీఎస్సీ నిబంధనల ప్రకారం వైటనర్ వినియోగించకూడదని స్పష్టం చేస్తుండగా, ఓఎంఆర్ వాల్యుయేషన్ స్లిప్‌లలో వైటనర్ వినియోగించినట్లు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నివేదికలు వెల్లడించాయని చంద్రబాబు తెలిపారు.

**వ్యవస్థలు యువత భవిష్యత్తు కోసమే..** 2019--24 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని చాలా సార్లు చెప్పానని సీఎం గుర్తుచేశారు. ప్రజా వేదిక నుంచి రాష్ట్ర బ్రాండ్ వరకు దెబ్బతీశారని, ప్రభుత్వంలోని వివిధ వ్యవస్థలపై ప్రజలకు విశ్వాసం పోయేలా గత పాలకులు వ్యవహరించారని విమర్శించారు.

# త్యాగం మీది... అండ మాది

- వెలిగొండ నిర్వాసితులకు మరో రూ.200 కోట్ల పరిహారం
- నిర్వాసిత కుటుంబాలకు చెక్కు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఇప్పటి వరకూ రూ.518 కోట్లు పరిహారం చెల్లింపు

**అమరావతి,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభోత్సవానికి గడువు దగ్గర పడుతున్న వేళ... నిర్వాసిత గ్రామాల ప్రజలకు పరిహారం అందిస్తూ ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోయి త్యాగాలు చేసిన నిర్వాసిత కుటుంబాలకు అండగా నిలుస్తోంది. జూన్ 27న రూ.300కోట్లు అందించిన ప్రభుత్వం...బుధవారం ముంపు బాధితులకు మరో రూ.200 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం అందించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు శాసన సభ ఆవరణలో నిర్వాసిత కుటుంబాలకు రూ.200 కోట్ల చెక్కును అందజేశారు. ఇప్పటి వరకూ వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.518 కోట్లను పరిహారంగా అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ప్రాజెక్టుల నిర్మాణం కోసం రైతులు, నిర్వాసితులు చేసిన త్యాగాలను ప్రభుత్వం గుర్తిస్తోందని వ్యాఖ్యానించారు. మిగతా పరిహారం సొమ్మునూ త్వరలోనే విడుదల చేస్తామని తెలిపారు. వెలిగొండ నిర్వాసితులను ఆదుకున్నది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మంచి చేసే ప్రభుత్వాలను గుర్తించాలని అన్నారు. భూములు, ఇళ్లను కోల్పోయిన తమకు ప్రభుత్వం అండగా



నిలిచి పరిహారం అందించడం పట్ల నిర్వాసితులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.

**రూ.518 కోట్ల మేర పరిహారం అందజేత..** వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సర్వం కోల్పోతున్న బాధితులకు అన్ని విధాలా అండగా నిలిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. సొంతంగా ఇళ్లు నిర్మించుకున్నందుకు గానూ ఓటీఎస్ కింద 2,557 కుటుంబాలకు ప్రభుత్వం రూ.318 కోట్ల మేర పరిహారం ఇప్పటికే చెల్లించింది. మరో 1,600 కుటుంబాలకు ఓటీఎస్ కింద రూ.200 కోట్లు పరిహారానికి సంబంధించి చెక్కును బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వాసితులకు అందించారు. దీంతో నిర్వాసితులకు ఇప్పటి వరకు పరిహారం కింద 4,157 కుటుంబాలకు రూ.518 కోట్లను ప్రభుత్వం చెల్లించినట్టైంది. నిర్వాసితుల కోసం 7 పునరావాస కాలనీల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. వేములకోట మినహా మిగిలిన 6 కాలనీల్లో మౌలిక సదుపాయాల పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయి. దీంతో ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో నిర్మించిన ఇళ్లకు తరలి వెళ్తున్నాయి.

# ఈ నెలలోనే వెలిగొండ వెలుగులు

- నెరవేర బోతున్న మూడు దశాబ్దాల చంద్రన్న కల
- నిర్వాసితులకు మరో రెండు వందల కోట్లు
- జలవనరుల శాఖ మంత్రి ఎన్. రామానాయుడు

**అమరావతి,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** కరువు పీడిత, ఫ్లోరైడ్ బాధిత ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాల్లో వెలిగొండ ద్వారా వెలుగులు నింపబోతున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 1996లో నేటి గౌరవ ముఖ్యమంత్రి , అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వెలిగొండ శంకుస్థాపన జరిగిందన్నారు. అదే చంద్రబాబు నాయుడు నేడు కూటమి ప్రభుత్వ అధినేతగా ఈ ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేసి ఈ నెలలోనే నీరు ఇవ్వటం ఒక చరిత్రగా రామానాయుడు అభివర్ణించారు. ఇదే వెలిగొండ పూర్తికాకుండానే ప్రారంభోత్సవం చేసి ప్రకాశం జిల్లా ప్రజలను మోసం చేసిన వైసిపి పార్టీ అధినేత జగన్ చరిత్ర హీనుడిగా ప్రజల మదిలో మిగిలిపోయాడు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 లో జలవనరుల శాఖ సమీక్షలో 2026 ఆగస్టు కల్లా వెలిగొండని పూర్తి చేయాలని ఆ రోజు చంద్రబాబు నాయుడు లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. ఆ లక్ష్యసాధనకు అనుగుణంగా ఈ రెండేళ్లలో, హెడ్ రెగ్యులేటర్ కి సంబంధించి జజ వాల్స్ గానీ, వింగ్స్ గానీ అవన్నీ కూడా మొన్న 2026 మే నెలకి పూర్తి చేశామన్నారు. అలాగే కృష్ణా నది నుంచి టన్నెల్ కి వచ్చేటువంటి ఆ నీటికి అప్రోచ్ ఛానల్ దగ్గర 80 వేల మెట్రిక్ టన్నులు మక్ ను కూడా తొలగించినట్లు చెప్పారు. నీరు వచ్చే మార్గాన్ని కూడా ఈ ఏడాదే ఏర్పాటు చేశామన్నారు. ?5 కిలోమీటర్ల బెంచింగ్ టన్నెల్ లో ఉండిపోతే, ఈ రెండేళ్లలోనే ఆ 5 కిలోమీటర్ల బెంచింగ్ ని పూర్తి చేశామన్నారు. టన్నెల్ 2 లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయానికి చూస్తే 7 కిలోమీటర్లు, అంటే 7,000 మీటర్ల లైనింగ్ మిగిలి ఉన్నటువంటి పరిస్థితి ఉందన్నారు. ఈ రెండేళ్లలో రేయింబవళ్లు పనిచేసి 6,907 మీటర్లు పూర్తి చేసినట్లు చెప్పారు. మిగిలిన 81 మీటర్లు ఐదారు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. ?అదే విధంగా టన్నెల్ బోరింగ్ మిషన్ తొలగింపు విషయంలో అప్పటి వైకాపా ప్రభుత్వం



చేతులెత్తేసింది అన్నారు. అటువంటి ాదీవీ తొలగింపు విషయంలో న్యాయవివాదాలను గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పట్టించుకుని పరిష్కరించారన్నారు. 1900 టన్నులు బరువు, 175 మీటర్ల పొడవు ఉన్నటువంటి ాదీవీ మిషన్ తొలగింపు.. సంక్లిష్ట పనిని చాకశక్యంగా దాదాపు చేశామన్నారు. టిబిఎం శకలాల తాలూకు వ్యర్థాలు ఇంకా 300 టన్నులు ఉన్నాయని వీటిని మరో నాలుగు, ఐదు రోజుల్లో తొలగిస్తామని మంత్రి చెప్పారు. అలాగే అతి ముఖ్యమైన ఫీడర్ కెనాల్ నడవడానికి వీలు లేని పరిస్థితిలో ఉండేదన్నారు. అటువంటి 21 కిలోమీటర్ల పొడవున్న ఫీడర్ కెనాల్ కు కూటమి ప్రభుత్వ అధినేతగా చంద్రబాబు నాయుడు 460 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారన్నారు. ఈ 2026 జనవరిలోనే శంకుస్థాపన చేసిన పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అన్నిటి కంటే మించి వెలిగొండ నిర్వాసితులకు 900 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. ఐదేళ్ల పదవీకాలంలో జగన్ నిర్వాసితులకు ఒక పైసా కూడా చెల్లించకుండా మోసం చేశాడు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2557 మంది నిర్వాసితులకు 318 కోట్లు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. నేడు మళ్లీ మరో 1600 మంది నిర్వాసితలకు 200 కోట్లు ఇచ్చామని చెప్పారు. మిగిలి మొత్తాన్ని కూడా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి తో పాటు చెల్లిస్తామన్నారు. తమ ప్రభుత్వానికి ప్రాజెక్టు ఎంత ముఖ్యమో నిర్వాసితులు కూడా అంతే ముఖ్యమని రామానాయుడు చెప్పారు. ఈ రెండేళ్లలోనే 3,000 కోట్ల రూపాయలు వెచ్చించి వెలిగొండ కల సాకారం చేసినందుకు చంద్రబాబు నాయుడు కి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిర్వాసితులకు కోసం ఏర్పాటు చేసిన ఏడు కాలనీలలో నాలుగు పూర్తయ్యాయని మంత్రి చెప్పారు. మిగిలిన మూడు కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు.

# ఉన్నత విద్యలో అధ్యాపక పోస్టుల భర్తీయే లక్ష్యం

- రిజర్వేషన్ నిబంధనలను చట్టపరంగా పటిష్టంగా అమలుకు మార్గం
- 1,523 పోస్టుల భర్తీకి మార్గం సుగమం చేసేలా సవరణలు: మంత్రి నారా లోకేష్

**అమరావతిఆగష్టు 19 (వార్తాప్రభ) :** రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయడంతో పాటు, రిజర్వేషన్ నిబంధనలను చట్టపరంగా పటిష్టంగా అమలు చేసే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ రిజర్వేషన్ ఇన్ టీచర్స్ క్యాడర్ బిల్-2026ను మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక ఖాళీలు భారీగా ఉన్నాయని మంత్రి తెలిపారు. చివరిసారిగా 2012లో నియామకాలు జరిగాయని, ప్రస్తుతం రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో సుమారు 77 శాతం టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌లో తొలి విడతగా 1,523 అధ్యాపక పోస్టులను భర్తీ చేసే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు వివరించారు. అయితే విశ్వవిద్యాలయ నియామకాల్లో రిజర్వేషన్,మార్గదర్శకాలు, గత నియామకాలకు సంబంధించిన న్యాయపరమైన వివాదాలను దృష్టిలో పెట్టుకుని కొత్త సవరణలు



అవసరమయ్యాయని మంత్రి తెలిపారు. సవరణల్లో భాగంగా విశ్వవిద్యాలయాన్ని యూనిట్‌గా పరిగణిస్తూ నియామకాల నిర్వహణ, అవసరమైనప్పుడు ఉన్న ఫ్యాకల్టీని అడ్జస్ట్ చేసేందుకు ప్రత్యేక విధానం, అడ్జస్ట్‌మెంట్ సాధ్యం కానప్పుడు సూపర్ న్యూమరరీ పోస్టులు సృష్టించే అవకాశం, డిపార్ట్‌మెంట్ స్థాయిలో రిజర్వేషన్ ప్రాతినిధ్యం కల్పించడం, సీనియారిటీ, ప్రమోషన్లకు డిపార్ట్‌మెంట్‌ను యూనిట్‌గా పరిగణించడం వంటి అంశాలను సవరణ బిల్లులో పొందుపరిచినట్లు మంత్రి చెప్పారు. వర్టికల్, హారిజంటల్ విధానాలు రెండింటినీ సమన్వయంతో అమలు చేయాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని చట్టపరమైన స్పష్టత తీసుకొస్తున్నట్లు చెప్పారు. గత నియామకాల్లో ఎదురైన న్యాయపరమైన సమస్యలు మళ్లీ తలెత్తకుండా.. కొత్త నియామక ప్రక్రియ లీగల్ స్క్రూటినీని తట్టుకునేలా సవరణలను రూపొందించినట్లు మంత్రి తెలిపారు. అధ్యాపక ఖాళీల భర్తీ, రిజర్వేషన్‌కు న్యాయం, నాణ్యమైన ఉన్నత విద్య, ఈ మూడు లక్ష్యాలను కలిపేలా కొత్త నియామక వ్యవస్థను ఏర్పాటు చేయడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

# రిజర్వేషన్లతో బీసీలకు అందలం-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** స్థానిక సంస్థల్లో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత నేతృత్వంలో బీసీ నాయకుల సంబరాలు జరుపుకున్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి బీసీ నేతలు హర్షాతిరేకాలు వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీల అభ్యున్నతే లక్ష్యంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు. బీసీలకు వెన్ను దన్నుగా అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబునాయుడు నిలిచారన్నారు. బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక గుర్తింపు టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే లభించాయన్నారు. తొలుత అన్న ఎన్టీఆర్ బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించి, వారిని రాజ్యాధికారంలో భాగస్వామ్యులు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలను అన్నిరంగాల్లో ముందంజలో ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. అన్న ఎన్టీఆర్ బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే 1995లో సీఎం చంద్రబాబునాయుడు ఆ సంఖ్యను 34 శాతానికి పెంచారన్నారు. 2021 వరకూ ఆ రిజర్వేషన్లు కొనసాగుతూ వచ్చాయన్నారు. జగన్ వచ్చిన తరవాత స్థానిక సంస్థల్లో



బీసీల రిజర్వేషన్లకు కోత విధించి, 24 శాతం అమలు చేశారన్నారు. దీనివల్ల బీసీలు 16,800 పదవులకు దూరమయ్యారన్నారు. బీసీలకు పదవులే కాకుండా ఆర్థికంగా లబ్ధి కలిగించే పథకాలను సైతం జగన్ రద్దు చేశారన్నారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో బీసీలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారన్నారు. ఇదేంటని ప్రశ్నించిన బీసీలను, ఆ సామాజిక వర్గ నేతలను తప్పుడు కేసులతో వేధించారన్నారు. మరోసారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో, బీసీలకు మంచిరోజులు ప్రారంభమయ్యాయన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచుతూ సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలు కోల్పోయిన పదవులు మరోసారి లభించనున్నాయన్నారు. నిర్ణయాధికారంతోనే బీసీలకు అందలం దక్కుతుందని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి గురుమూర్తి, పేరేపి ఈశ్వర్, మల్లెల ఈశ్వర్, అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటి, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు

- మహాబలిపురంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సమావేశం
- హాజరుకానున్న 6 రాష్ట్రాల ముఖ్యమంత్రులు

**అమరావతి,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** తమిళనాడులోని మహాబలిపురం వేదికగా గురువారం జరగనున్న 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలను సమావేశంలో ప్రస్తావించనున్నారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య సమన్వయం, అంతర్రాష్ట్ర సమస్యల పరిష్కారంతో పాటు ఏపీ పునర్విభజన చట్టం అమలు, పెండింగ్‌లో ఉన్న విభజన అంశాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై సీఎం చర్చించనున్నారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు పూర్తవుతున్నా పునర్విభజన చట్టంలోని వివిధ అంశాలు ఓ కొలిక్కి తీసుకువచ్చే అంశాన్ని సీఎం ప్రస్తావించనున్నారు. షెడ్యూల్-9-10లోని సంస్థల విభజన, ఆస్తులు--అప్పుల పంపకం, పెండింగ్ ఆర్థిక అంశాల పరిష్కారంపై కేంద్రం చొరవ తీసుకోవాలని కోరనున్నారు. రెవెన్యూ గ్యాప్, పన్ను సంబంధిత అంశాలను ముఖ్యమంత్రి ప్రస్తావించ నున్నారు.

**కేంద్రం దృష్టికి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు..** రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు దుగరాజుపట్నం పోర్టు, విశాఖపట్నం--విజయవాడ మెట్రో ప్రాజెక్టులు, రైల్వే కనెక్టివిటీ, విమానాశ్రయాల అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్ల వంటి అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారు. విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటు, పోలవరం ప్రాజెక్టు కు నిధులు వంటి అంశాల్లో కేంద్ర సహకారానికి కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు మిగిలిన ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు, నిధులు, కేంద్ర సహకారం కోరనున్నారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్ లు చారిత్రాత్మక నిర్ణయం

● హర్షం వ్యక్తం చేసిన కొంకేపూడి బ్యాంక్ ప్రెసిడెంట్



**పెడన,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు కొంకేపూడి బ్యాంక్ ప్రెసిడెంట్ కట్టా నాగరాజు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు.బుధవారం నాడు ఆయన తన అభిప్రాయాన్ని వార్తప్రభ ప్రతినిధి తో పంచుకున్నారు. ఈ నిర్ణయం ద్వారా బీసీలకు రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం లభించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో బీసీ వర్గాల నాయకత్వానికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని ఆయన అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం సామాజిక న్యాయ సాధనలో ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం మరిన్ని సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని విద్య, ఉపాధి రాజకీయ ప్రాతినిధ్యం వంటి రంగాల్లో బీసీలకు మరిన్ని అవకాశాలు కల్పించాలని నాగరాజు కోరారు. బీసీల సంక్షేమం కోసం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ప్రతి ఇంటికీ వెళ్లి ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభా సర్వే



**తిరువూరు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, గ్రామాల్లో చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలపై ఎంపీడీవో రవి పంచాయతీ కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల జనాభా వివరాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి, ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభాకు సంబంధించిన సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు. సర్వే సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేయాలని ఎంపీడీవో రవి సూచించారు. సేకరించిన సమాచారాన్ని నిబంధనల ప్రకారం నమోదు చేసి, ఉన్నతాధికారులకు అందజేయాలని ఆదేశించారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో అవసరమైన ముందస్తు ఏర్పాట్లపై కూడా కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో సూచించారు. సదస్సులో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొని, సర్వే నిర్వహణకు సంబంధించిన విధివిధానాలను తెలుసుకున్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం



**విస్సన్నపేట,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండలంలోని ఫోటోగ్రాఫర్ల వీడియో గ్రాఫర్లు పాల్గొని కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు

## జనాభ 59798 మండలంలో సెగ్మెంట్లు 17

–ఇన్చార్జ్ ఎంపీడీవో శివకుమార్



**విస్సన్నపేట,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో 59,798 మంది జనాభా 17 మండలాలు గుర్తించి డ్రాఫ్ట్ పబ్లికేషన్ ప్రకటించినట్లు ఇన్చార్జి మండల అభివృద్ధి అధికారి డి శివకుమార్ తెలియజేశారు. కమిషనర్ ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ తాడేపల్లి వారి ఉత్తర్వులు అనుసరించి గ్రామాల వారీగా 17 సెగ్మెంట్ల జాబితా ప్రచురించడం జరిగింది అన్నారు. అభ్యంతరం ఉన్నవారు 20వ తేదీ లోపు తెలియజేయవలసిందిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మండల అధికారులు



**విస్సన్నపేట,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో గ్రామ వార్డు పోలింగ్ బూత్ లను మండల అధికారులు పలు పాఠశాలలలో పరిశీలించారు. విస్సన్నపేట జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏవో ప్రసాద్, ఈవో హరికృష్ణ కుమార్, ఇంజనీరింగ్ విభాగం పి ఆర్ ఏ ఈ శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. 21 ,22 ,23, 27 ,27 ,28 ,30, 31, 32 9 పోలింగ్ బూత్లకు సంబంధించి మౌలిక వసతులను పరిశీలించారు

## రోడ్ల ఆక్రమణలను సహించేది లేదు: కమిషనర్ సత్యనారాయణ



**కాకినాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** నగరంలో రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం నాలుగో డివిజన్‌లోని ఎండోమెంట్ కాలనీ, 100 బిల్డింగ్స్ ప్రాంతాల్లో పర్యటించిన ఆయన స్థానిక సమస్యలను పరిశీలించారు. 100 బిల్డింగ్స్‌లో రోడ్డును ఆక్రమిస్తూ నిర్మాణం చేపడుతున్న విషయాన్ని గుర్తించిన కమిషనర్, వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులతో మాట్లాడి అక్రమ నిర్మాణాన్ని తొలగించడంతో పాటు నిబంధనల మేరకు జరిమానా విధించాలని ఆదేశించారు. అలాగే కోకిలా సెంటర్ నుంచి 100 బిల్డింగ్స్ మీదుగా ప్రవహించే డ్రైనేజీ సమస్యను పరిశీలించి, ఎత్తుపల్లాల కారణంగా నిలిచిపోతున్న మురుగునీటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఇంజనీరింగ్ అధికారులతో ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రాంతంలో ఇబ్బందికరంగా ఉన్న చెట్టును విద్యుత్ శాఖతో సమన్వయంతో తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాగునీరు, వీధి దీపాలు, ఇంటింటి చెత్త సేకరణ తదితర అంశాలను కూడా పరిశీలించారు. కోకిలా సెంటర్ నుంచి రైల్వే బ్రిడ్జి వైపు రహదారిలో డీసిల్టేషన్ పనులపై స్థానికులు చేసిన విజ్ఞప్తిపై ఇంజనీరింగ్ ఎస్‌ఈతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, డీఈలు లక్ష్మీనారాయణ, ఫణీంద్ర, ప్రవీణ్ చంద్ర, రత్నమాల, శానిటేషన్ సూపర్‌వైజర్ నాయుడు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు దేవులపల్లి రామలింగం కన్నుమూత..



**కాకినాడ, ఆగష్టు 19 (వార్తాప్రభ) :** సుమారు నాలుగు దశాబ్దాల పాటు జర్నలిజానికి అంకితమై పనిచేసిన సీనియర్ పాత్రికేయుడు, వెలుగు పత్రిక సంపాదకుడు దేవులపల్లి రామలింగం (60) మంగళవారం కాకినాడలోని ఓ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కిర్కంపూడిలో జన్మించిన రామలింగం 1985లో ఆంధ్రభూమిలో పాత్రికేయ వృత్తిని ప్రారంభించారు. అనంతరం డెక్కన్ క్రానికల్లో 1998 వరకు పనిచేశారు. తరువాత ఉదయం దినపత్రికలో స్టాఫ్ రిపోర్టర్‌గా చేరి మహబూబ్‌నగర్‌తో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పనిచేశారు. 2002లో రాజమహేంద్రవరంలో వెలుగు పత్రికను ప్రారంభించి, అప్పటి నుంచి సంపాదకుడిగా కొనసాగారు. సూటిగా మాట్లాడే తత్త్వం, నిరాడంబర జీవనం, ధైర్యం, విస్తృత పరిజ్ఞానం ఆయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చాయి. జర్నలిజం కోసం తన వ్యక్తిగత ప్రయోజనాలను త్యజించిన రామలింగం, తన పూర్వీకుల ఆస్తిని సైతం పత్రిక నిర్వహణకు వినియోగించారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాడారు. సంపద కూడబెట్టకుండా పత్రికా రంగానికే తన జీవితాన్ని అంకితం చేశారు. ముద్రగడ పద్మనాభం, జక్కంపూడి రామ్మోహన్‌రావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ తదితర ప్రముఖులతో ఆయనకు సన్నిహిత పరిచయాలు ఉన్నాయి. రామలింగం మృతికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతాపం వ్యక్తం చేశారు. నిరాడంబరత, నిజాయితీ, ధైర్యం, నిస్వార్థ సేవకు ప్రతీకగా నిలిచిన రామలింగం మరణం తెలుగు జర్నలిజం రంగానికి తీరని లోటని సహచర పాత్రికేయులు పేర్కొన్నారు. సీనియర్ పాత్రికేయులు జర్నలిస్టు రామలింగం గారి ఆత్మకు శాంతి కలగాలని , ఆంధ్ర ప్రదేశ్ ఎంపనాలమెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లూరు ప్రసాద్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ లు ఒక ప్రకటనలో నివాళులర్పించారు.

## డ్రోన్ సహాయంతో పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

–9 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్.. 15 బైక్‌లు సీజ్





**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** వీరవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట స్థావరాలపై పోలీసులు డ్రోన్ సహాయంతో దాడులు నిర్వహించి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. రమేష్, వీరవల్లి ఎస్ఐ సత్యం సురేష్ తమ సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించారు. రేమల్లె గ్రామ శివారులోని పామాయిల్ తోటలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు డ్రోన్ సహాయంతో నిఘా పెట్టి దాడి చేశారు. పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.7,690 నగదు, 3 సెల్‌ఫోన్లు, 6 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా కోడూరుపాడు గ్రామ శివారులోని రాళ్లగుంట ప్రాంతంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో డ్రోన్ సహాయంతో మరోసారి నిఘా ఏర్పాటు చేసి దాడి చేశారు. ఈ ఘటనలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.13,190 నగదు, 5 సెల్‌ఫోన్లు, 9 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. రెండు ఘటనలకు సంబంధించి మొత్తం 9 మంది నీ అదుపులోకి తీసుకోగా, రూ.20,880 నగదు, 8 సెల్‌ఫోన్లు, 15 బైక్‌లను పోలీసులు సీజ్ చేశారు. నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎల్. రమేష్, ఎస్ఐ సత్యం సురేష్ తెలిపారు. పేకాట, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న రాజకీయ పార్టీలు




**విస్సన్నపేట,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ ,జడ్పిటిసి ఎన్నికలలో సర్పంచ్, ఎంపీపీ పదవులకు కూడా జడ్పిటిసి వలె ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో ఆశావాహులు చాప కింద నీరులా పావులు కదుపుతున్నట్లు సమాచారం అందుతుంది . ఒక రాజకీయ పార్టీ ఇప్పటికే సామాజిక సమీకరణల గణాంకాలను వార్డుల వారీగా లెక్కిస్తూ ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ ప్రకటిస్తే సంబంధిత సామాజిక వర్గములో ఎవరిని నిలపాలి అనే అంశాలను రాజకీయ పరిపక్వత అపార అనుభవం కలిగిన రాజకీయ చాణిక్యుల సలహా సంప్రదింపులతో వైరి వర్గాల గజ కర్ణ గోకర్ణ టక్కు టమార విద్యలకు పై ఎత్తులు వేసే లక్ష్యంగా పథక రచన చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అదే సమయంలో మండలంలో ఒక రాజకీయ పార్టీ అంటీ ముట్టనట్టు స్తబ్దతగా ఉండటంతో కొందరు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయి గ్రామపంచాయతీలను మండల ప్రజా పరిషత్ ను జడ్పిటిసి స్థానాన్ని అధికార కూటమి నాయకులు సూపర్ సిక్స్ పథకాలతో సిక్సర్ కొట్టాలని వ్యూహాలు పన్నుతూ ఉంటే ప్రతిపక్ష వైసిపి గతంలో గెలుపు సాధించిన గ్రామపంచాయతీ లతో పాటు మిగిలిన గ్రామపంచాయతీలను సైతం గెలుపొందాలని అదే బాటలో మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి స్థానాలలో కూడా వైసీపీ జెండా ఎగురవేయాలనే ధ్రువ సంకల్పంతో ఉన్నట్లు పలుచోట్ల అనుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఎన్ఆర్ఐ గిరిబాబు వారి మిత్రబృందం వారి అభిమానులు స్థానిక మండలం నుండి పలు రాష్ట్రాలలో ఇంజనీర్లుగా సేవలందిస్తూ ఎన్నికల క్యాంపెయిన్ కు ఆరు నెలల ముందే తెలుగుదేశం పార్టీ పై అభిమానంతో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయాలనే లక్ష్యంతో నిద్ర ఆహారాలను మాని సాంకేతికతలో వారికి ఉన్న పట్టుతో వారు రచించుకున్న యాప్ ద్వారా సెల్ఫోన్ లింకుతో ఓటర్ పేరు డోర్ నెంబర్ సంబంధిత వివరాలను పొందుపరిచిన సాఫ్ట్వేర్ తో ఏ ఒక్క ఓటు బీరు పోకుండా అదే సమయంలో పక్క రాష్ట్రాలలో భవన నిర్మాణ కార్మికులుగా పార్ట్ టైం ఉద్యోగులుగా చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్న వారితోపాటు పారిశ్రామికవేత్తలు,ప్రొఫెసర్లు, గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అధికారులు సైతం సంబంధిత జన్మస్థల ప్రాంతాలకు వచ్చి ఓట్లు వేసేందుకు చేసిన పథక రచన నూటికి నూరు శాతం సక్సెస్ అయిందని వారి కృషి పట్టుదల అకుంఠిత దీక్షకు వెనుక ఉన్నది గిరిబాబు అనే చెప్పాలి. అదే సమయంలో ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వారిని అనారోగ్యంతో బాధపడే వారిని సైతం ఆదుకోవడం ప్రతి ఒక్క ఓటు వడిచిపెట్టినట్లు రాజకీయ మేధావులు విశ్లేషిస్తున్నారు. అదే బాటలో స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా చరిత్ర పునరావతం అవుతుందని టిడిపి అభిమానులు నమ్ముతున్నారు.

## తిరువూరులో ఆహార భద్రత గాలికొదిలేశారా?

● పుట్టుకొస్తున్న రెస్టారెంట్లు.. విచ్చలవిడిగా ఫ్రైడ్ రైస్ బండ్లు ● పలావ్ సెంటర్లలో నాణ్యతపై అనుమానాలు




**తిరువూరు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫ్రైడ్ రైస్ బండ్లు, పలావ్ సెంటర్లు రోజురోజుకూ పెరుగుతున్నా ఆహార నాణ్యతపై పర్యవేక్షణ మాత్రం కనిపించడం లేదని కొన్ని హోటల్స్ వాడిన వంట నూనెను తెల్లవారి కూడా అదే నూనెతో తినుబండారాలు తయారుచేసి ప్రజా ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నారని ఆరోపణలు వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు చోట్ల పరిశుభ్రత, వంట నూనెల నాణ్యత, ఆహార పదార్థాల నిల్వ, ఫుడ్ సేఫ్టీ నిబంధనల అమలుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది వినియోగదారుల ఆరోపణల ప్రకారం, పలావ్ తయారీలో నాణ్యత లేని నూనెలు, డాల్డా వంటి పదార్థాలను ఉపయోగిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయి. అయితే ఈ ఆరోపణలు నిజమో కాదో తేల్చాల్సింది అధికారుల తనిఖీలు, ఆహార నమూనాల పరీక్షలే. తిరువూరు ప్రాంతంలో పెరుగుతున్న చిన్న హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, ఫ్రైడ్ రైస్ బండ్లు, పలావ్ కేంద్రాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, ఫుడ్ సేఫ్టీ లైసెన్సులు, వంటశాలల పరిశుభ్రత, ఉపయోగిస్తున్న నూనెలు, ముడి పదార్థాల నాణ్యతను పరిశీలించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఫుడ్ సేఫ్టీ విభాగం బాధ్యతల్లో హోటళ్లు, రెస్టారెంట్లు, రిటైల్ దుకాణాలు తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం, అనుమానిత ఆహార పదార్థాల నమూనాలు సేకరించడం, నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవడం ఉన్నాయి. మరోవైపు తెలంగాణలో తరచూ ఆహార సంస్థలపై తనిఖీలు జరుగుతున్నాయని ప్రస్తావిస్తున్న ప్రజలు, "తిరువూరు నియోజకవర్గంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎప్పుడు విస్తృతంగా తనిఖీలు చేపడతారు?" అని ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశం కావడంతో తిరువూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని మండలాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తు వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## ఘనంగా అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింకా జన్మదిన వేడుకలు



**విజయవాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** విజయవాడ కానూరు లోని స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింకా నారాయణరావు యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాసరావ్ మరియు అఖిల భారత యాదవ సభ రాష్ట్ర యువజన అధ్యక్షులు అలా అనంతరామయ్య యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింకా నారాయణ యాదవ్ మాట్లాడుతూ అఖిలభారత యాదవ మహాసభను ఇంకా బలోపేతం చేస్తామని తెలియజేశారు. రాబోయే రోజుల్లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో మరియు మేయర్ ఎలక్షన్స్ లో అన్ని ఎలక్షన్స్ లో యాదవులు అన్నిచోట్ల పోటీ చేయాలనీ, ఇది తన ఆకాంక్షగా వారు తెలియజేశారు. యాదవ జాతి అభ్యున్నతికి, వారి యొక్క పురోభుతికి ఎప్పుడు తను సహాయం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణికంఠ తదితర నాయకులు పాల్గొన్నారు.

## గన్నవరం తహసీల్దార్ కె. వి. శివయ్యకు ఘన సత్కారం



**గన్నవరం, ఆగష్టు 19 (వార్తాప్రభ) :** గన్నవరం తహసీల్దార్ కె. వి. శివయ్య ఇటీవల 'ఉత్తమ ప్రతిభా పురస్కారం' అందుకోవడం పట్ల పలువురు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. శివయ్య గన్నవరం తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఎంతో అంకితభావంతో ప్రజలకు పౌర సేవలు అందిస్తున్నారని, ఆయన కష్టానికి తగిన గుర్తింపుగా ఈ పురస్కారం దక్కిందని నాయకులు కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని, అత్యుత్తమ పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు మేడేపల్లి రమా, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కొసరాజు సాయిరామ్, గన్నవరం సీహెచ్‌సీ డైరెక్టర్ బుస్సే నాగప్రసాద్, బుస్సే సరిత తదితరులు పాల్గొని తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆల్ ఇండియా పోస్టల్ & ఆర్ ఎం ఎస్ పెన్షనర్స్ సమస్యలపై ధర్నా



**కాకినాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** కేంద్ర నాయకత్వం ఎన్ సి సి పి ఏ.ఇన్ ఛార్జీ జనరల్ సెక్రెటరీ కె.జయరాజ్, శివ గోపాల్ మిశ్రా పిలుపు ననుసరించి బుధవారం కాకినాడ ప్రధాని తపాలా కార్యాలయం వద్ద కాల్ అటెండ్స్ డే సందర్భంగా తమ డిమాండ్స్ సాధనకై డిమానిస్ట్రేషన్ చేసినారు. ముఖ్యంగా 1ఎన్పీఎస్ యుపిఎస్ పెన్షన్ రద్దు చేయాలని ఓపిఎస్ పునరుద్ధరించాలని 2పెన్షన్ వ్యాలిడేషన్ బిల్ రద్దు చేయాలని 3ఎనిమిదో వేతన సంఘం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ సవరించాలని,తదితరులు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను పోస్టల్ సూపరిండెంట్ కె.కృష్ణకు అసోసియేషన్ నాయకులు సమర్పించినారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియపోస్టల్ & ఆర్ ఎం ఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకత్వం వహించారు. అసోసియేషన్ నాయకులు ప్రెసిడెంట్ జీవీ.లక్ష్మీనారాయణ వైస్ ప్రెసిడెంట్ డి. మాణిక్యాల రావు డివిజనల్ కార్యదర్శి మరియు ఫార్మ్ ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ తురగా సూర్యారావు ఫైనాన్స్ కార్యదర్శి సిహెచ్. రామారావు,నాయకులు,డివి. సుశీల,ఎన్. త్రినాధరావు.నరసింహారావు, వై.కామేశ్వరరావు,వై. రామ్మోహన్రావు,వై. నాగేశ్వరరావు,మునేశ్వరరావు.టి. పద్మనాభం, వి.ఎ.మార్కు,లంకా రామకృష్ణ ఏం.రాంబాబు,కేంద్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం జనరల్ కార్యదర్శి ఎస్విఎస్ఎన్ సాయిరాం,ఏపీయూ గ్రూప్ సి సంఘ నాయకులు సాగర్, సంఘ సభ్యులు పెన్షనర్స్ సంఘానికి పూర్తి మద్దతు ప్రకటించారు.

## విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్లు పంపిణీ



**చౌటపల్లి (తిరువూరు రూరల్), ఆగష్టు 19 (వార్తాప్రభ) :** మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల, చౌటపల్లిలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మధ్యాహ్న భోజనం ప్లేట్లని ఆంగ్ల ఉపాధ్యాయుడు యం. రాం ప్రదీప్ చొరవతో పాఠశాల సిబ్బంది బుధవారం పంపిణీ చేశారు. అదే విధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గానుగ పాడు విద్యార్థులకు కూడా పంపిణీ చేశారు.

## నారాయణ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం





**శేరిలింగంపల్లి,ఆగస్టు 19 (వార్తాప్రభ):** "సురక్షా తిరంగా" కార్యక్రమంలో భాగంగా బుధవారం మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మదీనగూడ నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, ఫిషింగ్, ఫేక్ లింకులు,ఓటీపీ మోసాలు, లోన్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌లు,సోషల్ మీడియా భద్రత,సురక్షిత డిజిటల్ విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీలు,బ్యాంకు వివరాలు,వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.సైబర్ ఆర్థిక మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, పోలీస్ అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఐ మియాపూర్ విజయ్,సైబర్ వారియర్ సూర్యతేజ, పెట్రోల్ కారు సిబ్బంది పాల్గొన్నారు.

### డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన..
### నాగారం డివిజన్ అధ్యక్షులు ఎల్లసాని భూమయ్య యాదవ్.



**కీసర, నాగారం, ఆగస్టు 19(వార్తా ప్రభ):**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం, మరియు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో అయ్యప్పనగర్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లి గ్రామం అయ్యప్పనగర్‌లో రూ.70 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిననాగారం డివిజన్ అధ్యక్షులు ఎల్లసాని భూమయ్య యాదవ్, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కౌకుట్ల జీవన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చింతల సరిత రమేష్, నల్లోల కుమార్, ఓంప్రకాష్, ఎల్లసాని బాలరాజ్ యాదవ్, పంబల్ల బలరాం, వంటేరు సోమిరెడ్డి, దొడ్డి బాలనరసింహ, రేగు అశోక్, కాలనీ అధ్యక్షులు భాద్రేష చారి, జనరల్ సెక్రటరీ దేవి వర ప్రసాద్, వివిధ కాలనీ అధ్యక్షులు, రాజు చౌదరి, మరియు నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు చిత్త శుద్ధి తో పని చేసి గ్రామాల అభివృద్ధి కీ సహకరించండి.

**-ఎంపిపి గాంధి**




**పెనుగంచిప్రోలు - ఆగస్టు 19( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం జరిగినది. ఈ సమావేశం లో మొదటగా లింగగూడెం గ్రామం ఎంపీటీసీ సభ్యులు బరిగల వెంకటరామయ్య మృతికి సంతాప సూచకంగా సభ మౌనం పాటించడమైనది. సభలో వెంకట్రామయ్యా గురించి ఎంపీపీ గాంధీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరరావు (వాసు ),ఎంపిడిఓ జి. శ్రీను మాట్లాడారు.తదుపరి సర్వ సభ్య సమావేశం కొనసాగించడమైనది, సమావేశంలో ఎంపీపీ మార్కపూడి గాంధీ శాఖల వారిగా రివ్యూ చేసి అందరూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి గ్రామాల అభివృద్ధికి సహకరించగలరని కోరడమైనది, ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ గుంటుపల్లిశ్రీనివాసరావు( వాసు), ఎంపిడిఓ శ్రీమతి జి శ్రీను మరియు మండల స్థాయి అధికారులు , పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు,ఈ సమావేశంలో స్థానిక స్వాతంత్ర సమరయోధులైన శ్రీ కొమ్రరాజు లక్ష్మణరావు , శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ , ముండ్లపాటి రామనాథం,మరియు శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఫోటోలను మండల పరిషత్ సమావేశపు హాలులో పెట్టుటకు సభ ఆమోదించడమైనది

## నేడు చంద్రగూడెంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**మైలవరం:ఆగష్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మైలవరం మండలంలోని చంద్రగూడెం సొసైటీ (పిఎసిఎస్)కార్యాలయం ఆవరణలో ఎం ఎన్ ఆర్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి వారు సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేది గురువారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ మోర్ల వెంకట రోశాలు బుధవారం తెలిపారు.ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకుఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ శిబిరంలో కంటి పరీక్షలు, వైద్యుల సలహాలు అందించడంతో పాటు, అవసరమైన వారికి ఉచిత కంటి శుక్లం ఆపరేషన్లు నిర్వహించ బడతాయన్నారు.పేదలు, వృద్ధులు, మహిళలు, పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డుతో హాజరు కావాలని రోశాలు తెలియజేశారు.

# హైదరాబాద్ మహానగర అభివృద్ధిలో పాలమూరు కార్మికుల పాత్ర ఎంతో ఉంది-మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్.

### పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం కార్యాలయాన్ని సందర్శించిన మాజి మంత్రి శ్రీనివాస్ గౌడ్...



**కూకట్ పల్లి, ఆగస్ట్19(వార్తాప్రభ):**హైదరాబాద్ మహానగర అభివృద్ధిలో పాలమూరు కార్మికుల పాత్ర ఎంతో ఉందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకుడు వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి ఎల్లమ్మబండలోని పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం కార్యాలయాన్ని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను సంఘం నిర్వాహకుల నుంచి అడిగి తెలుసుకున్నారు. తను కూకట్ పల్లి డిప్యూటీ కమిషనర్ గా పని చేసినప్పుడు ఎల్లమ్మబండ కాలనీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్టు గుర్తు చేశారు. పాలమూరు జిల్లా అంటేనే వలస కార్మికుల జిల్లా అని పేరుంది, ఎల్లమ్మబండతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో పాలమూరు వాసులు నివాసం ఉంటున్నారని అన్నారు. హైదరాబాద్ మహానగర నిర్మాణంలో, అభివృద్ధిలో పాలమూరు కార్మికుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు వలసలు తగ్గాయి, పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల ద్వారా పుష్కల నీటిని అందించడంతో వలస కార్మికులు వలసల బాట మాని వ్యవసాయం చేసుకుంటున్నారని అన్నారు. పాలమూరు బిడ్డలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.ఏ. కరీమ్, ప్రధాన కార్యదర్శి గోపాస్ రవీందర్, సీనియర్ జర్నలిస్టులు ఆర్. కే. దయాసాగర్, సామల రాము, బిఆర్ఎస్ నాయకులు డి. అనిల్ రెడ్డి, కాంట్రాక్టర్ శంకర్, సంఘం వ్యవస్థాపక సభ్యులు దేవయ్య, యాదగిరి, నరసింహ, మాచర్ల భద్రయ్య, బోయ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయం లేకుండాఇళ్లు తొలగిస్తే ఆత్మహత్యలే గతి

- కొండపల్లి రైల్వే గేటు నివాసితుల ఆందోళన ఉధృతం.. ఉద్రిక్తతకు దారితీసిన ఇళ్లు కూల్చివేత కార్యక్రమం
- పెట్రోల్ పోసుకున్న ముగ్గురు మహిళలు





**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 19 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి రైల్వే గేటు వద్ద రోడ్డుకిరువైపులా ఇళ్లను బుధవారం సాయంత్రం జేసీబీతో తొలగించేందుకు రైల్వే, రెవెన్యూ అధికారులు సిద్ధమవడంతో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. నివాసితులు ఇళ్ల తొలగింపు ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. తమకు ప్రత్యామ్నాయం చూపకుండా, నష్టపరిహారం చెల్లించకుండా ఇళ్లు తొలగిస్తే ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరించారు. నివాసితుల్లో ముగ్గురు మహిళలు దుర్గ, నాగమణి, స్వప్న పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. దుర్గ అనే మహిళ పెట్రోల్ ను తాగడంతో ఆమె అపస్మారక స్థితికి చేరుకుంది. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇళ్ల తొలగింపు కార్యక్రమాన్ని రైల్వే, రెవెన్యూ అధికారులు తాత్కాలికంగా నిలిపివేసి వెనుదిరిగారు. సమాచారం అందుకున్న పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**రోడ్డెక్కి నివాసితుల ఆందోళన** అంతకుముందు నివాసితులు రోడ్డెక్కి ఆందోళన నిర్వహించారు. నివాసితులకు సీపీఎం, వైసీపీ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు అండగా నిలిచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైల్వే గేటు వద్ద ఆర్వోబీ పేరుతో ఎన్నో సంవత్సరాల నుంచి రోడ్డు పక్కన ఉంటున్న 16 దళిత కుటుంబాలకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా తొలగించేందుకు ఈనెల 20వ తేదీ డెడ్ లైన్ విధించడం సరికాదన్నారు. తొలగించే ముందు ప్రత్యామ్నాయం చూపాలని, లేకుంటే నష్టపరిహారం చెల్లించాలన్నారు. నిడమానూరులో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ఒక్కో కుటుంబానికి రూ.6.36 లక్షలు చెల్లించారని, నున్నలో రెండు సెంట్లు స్థలం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. రెవెన్యూ అధికారులు ఈ ఏరియాను పరిశీలించి గతంలో ఆర్డీవో చైతన్య ఇచ్చిన హామీని అమలు చేసే విధంగా చూడాలని కోరారు. ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కూడా మానవతా దృక్పథంతో దళితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి ఎం.మహేష్, బాషా, వైసీపీ నాయకులు శ్రీనివాసరాజు, శరభయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు దానియేలు, విజయ్, నివాసితులు పాల్గొన్నారు.

# సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో పారాయణం



**మచిలీపట్నం ఆగష్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విశ్వహిందూ పరిషత్ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో మచిలీపట్నం సర్కిల్ పేటలో వేంచేసిన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో మాతృ శక్తి మహిళా మండలి సభ్యులు మహిళా భక్తులు బుధవారం విష్ణు సహస్రనామ పారాయణ కృష్ణాష్టకము లలితా సహస్రనామ పారాయణ నిర్వహించారు. 30 మందికి పైగా మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం హారతి, ప్రసాద వినియోగం జరిగింది. లాటరీ విధానంలో పారాయణలో పాల్గొన్న మహిళలలో ఒక మహిళకు నూతన వస్త్రాలు బహుకరించారు. విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ బూరగడ్డ శ్రీనాథ్ బహుకరించిన నూతన వస్త్రాలను కూనపు రెడ్డి శ్రీగంగ చేతుల మీదుగా విజేత సాయి లత కు అందజేశారు. వందేమాతర గీతాన్ని భక్తిశ్రద్ధలతో మహిళలందరూ ఆలపించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళ లకు డాక్టర్ బూరగడ్డ శ్రీనాథ్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ ఢీకొల్లు వెంకట్రావు, ధర్మకర్త జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం అయ్యప్ప, ఆలయ పూజారి శేషు, వై సుధా అనురాధ కూనపు రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.ప్రతి బుధవారం సాయంత్రం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది.

# బీసీలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ టీడీపీ.

**-ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**



**ఢిల్లీ /ఏలూరు, ఆగస్టు 19:** స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వం లో ఏపీ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ, ఆనాడు అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించినప్పటి నుంచి బీసీల అభ్యున్నతికి పాటుపడుతున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీ రిజర్వేషన్లకు కోతపెట్టి అన్యాయం చేసిందని, తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగానే బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకోవడంపై బీసీ కులాల తరపున ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో రాజ్యాధికారంలో బీసీలకు అవకాశాలు పెరుగుతాయని, ఎంతో మంది బీసీ కులాల యువకులకు నాయకులుగా ఎదిగే అవకాశం లభిస్తుందని ఎంపీ సంతోషం వ్యక్తం చేశారు. చట్ట సభల్లో కూడా బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ అసెంబ్లీలో ఇప్పటికే తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా ఎంపీ గుర్తు చేశారు. బీసీల సామాజిక, రాజకీయ అభ్యున్నతి కోసం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న టీడీపీ కూటమి ప్రభుత్వానికి రాష్ట్రంలోని బీసీ కులాలన్నీ రుణపడి ఉంటాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

## విద్యా ప్రమాణాలు పాటించాలి...



**గుడ్లవల్లేరు:ఆగష్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని కట్టవానిచెరువు గ్రామంలోని ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాలను మండల ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ బుధవారం పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థుల విద్యా ప్రమాణాలు, తరగతి గదుల నిర్వహణ, మౌలిక వసతులపై ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, పాఠ్యాంశాలపై అవగాహనను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలపై సమీక్షించారు. అనంతరం కట్టవానిచెరువు గ్రామంలోని పోలింగ్ బూత్‌లను ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. శ్రీ కొండలమ్మ ఆలయ చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, పాఠశాల సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.



కీసర సర్కిల్ జవహర్ నగర్ లో పర్యటించిన ఎంపీ ఈటెల రాజేందర్, పలు కాలనీలలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఈటెల రాజేందర్.

**జవహర్ నగర్, ఆగస్టు 19:(వార్తా ప్రభ)**

## నూర్ అహ్మద్ అలీకి గతి శక్తి ఇంజినీర్ల సన్మానం



**మల్కాజ్‌గిరి ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి):** రైల్వేకు చెందిన సివిల్, ఎలక్ట్రికల్, సిగ్నల్ ど టెలి కమ్యూనికేషన్ విభాగాల ఇంజినీర్లు, సూపర్‌వైజర్లు, ట్రైన్ ట్రావెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ZRUCC సభ్యుడు నూర్ అహ్మద్ అలీని మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్‌లో సన్మానించారు. రైలు ప్రయాణికుల సంక్షేమం, సౌకర్యాల కోసం ఆయన దీర్ఘకాలంగా చేసిన కృషిని గుర్తిస్తూ ఈ సన్మానం అందించారు. ప్రయాణికుల సౌకర్యాలు, రైల్వే సేవల మెరుగుదల కోసం 80 ఏళ్ల వయస్సులో కూడా నిరంతరం కృషి చేస్తూ, రైల్వే అధికారులతో నిరంతర సంబంధం కొనసాగిస్తూ ప్రయాణికుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తున్న నూర్ అహ్మద్ అలీని రైల్వే అధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా నూర్ అహ్మద్ అలీ మాట్లాడుతూ మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్‌లో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద జరుగుతున్న పనుల్లో సుమారు 95% పనులను సివిల్, ఎలక్ట్రికల్, సిగ్నల్ ど టెలి కమ్యూనికేషన్ ఇంజినీర్లు, సూపర్‌వైజర్లు, సిబ్బంది సమిష్టిగా పూర్తి చేసి, స్టేషన్‌ను ప్రారంభానికి సిద్ధం చేసినందుకు అభినందించారు. అన్ని విభాగాల సమన్వయ కృషి వల్ల ప్రధాన పనులు నిర్ణీత సమయంలో పూర్తయ్యాయని ఆయన పేర్కొంటూ, మిగిలిన పనులు కూడా త్వరలో పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్‌లో వేలాది మంది ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదలకు సహకరించిన ఇంజినీర్లు, సూపర్‌వైజర్లు, కార్మికుల బృందాన్ని నూర్ అహ్మద్ అలీ అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. బి. వెంకటేశ్వర రావు, నాగార్జున, రాజా రెడ్డి, ప్రసాద రావు, వీరభద్రయ్య తదితర రైల్వే ఇంజినీర్లు, సూపర్‌వైజర్లు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### సామాజిక సమస్యల పరిష్కారానికి...
### కాలనీవాసుల సహకారం ఎంతో అవసరం.
### జవహర్ నగర్ ఏసీపీ చక్రపాణి.




**జవహర్ నగర్ ఆగస్టు 19 (వార్తా ప్రభ):** కాలనీలో శాంతి భద్రతల పరిరక్షణ సామాజిక సమస్యల పరిష్కారానికి కాలనీవాసుల సహకారం ఎంతో అవసరమని జవహర్ నగర్ ఏసిపి చక్రపాణి పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ ప్రగతి నగర్ వాసులు తమ కాలనీ సామాజిక సమస్య శాంతి భద్రతల సమస్య గూర్చి మునగాల నరసింహ ఆధ్వర్యంలో బుధవారం జవహర్ నగర్ ఏసీపీ చక్రపాణిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మునగాల నరసింహ మాట్లాడుతూ కాలనీ చుట్టుపక్కల ప్రాంతాల్లో సామాజిక సమస్యలైన డ్రగ్స్, గంజాయి, తదితర సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ముఖ్యంగా యువత ఈ మహమ్మారికి బలవుతున్నారని రాత్రి సమయాలలో మహిళలు విద్యార్థులు బయటికి రావడానికి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల నిందితుల వల్ల భయ భ్రాంతులకు గురవుతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెట్రోలింగ్ వాహనాలను ఏర్పాటు చేయాలని ఈ మేరకు ఏసీపీకి విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఏసిపి చక్రపాణి మాట్లాడుతూ శాంతిభద్రతల సామాజిక రుగ్మతల పరిరక్షణలో కాలనీవాసుల సహకారం ఎంతో అవసరం అన్నారు. అనంతరం ప్రగతినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తగరం శ్రీనివాసులు కాలనీవాసులు ఏసీపీని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ పర్యటనకు నర్సింగరావు

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ



**కూకట్‌పల్లి,ఆగస్ట్ 19(వార్తా ప్రభ):** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు జి. నర్సింగరావును శాలువాతో ఘనంగా సన్మానించి, విదేశీ పర్యటన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.నర్సింగరావు దంపతులు గురువారం విదేశీ పర్యటనకు బయలుదేరుతున్నారని, అమెరికాలో ఆగస్టు 30న జరగనున్న వారి కుమార్తె వివాహ వేడుకను ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. కాబోయే వధూవరులకు తన ఆశీస్సులు అందజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని కోరుకున్నారు.అదేవిధంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కూడా నర్సింగరావు కుమార్తె వివాహం ఘనంగా జరగాలని ఆకాంక్షిస్తూ, నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేశారు.విదేశీ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని నర్సింగరావు దంపతులు స్వదేశానికి క్షేమంగా తిరిగి రావాలని ఎమ్మెల్యే గాంధీ, పురేందర్ రెడ్డి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు.

# సంపాదకీయం

## వైసీపీకి దెబ్బ పడుతుందా... ఆ బిల్లు భయంతోనే ?

ఏపీలో వైసీపీకి 2029 ఎన్నికలు చాలా ముఖ్యం అన్న సంగతి తెలిసిందే. వైసీపీ అంటే ఏకశిలా సదృశ్యమైన పార్టీ. అక్కడ ఒక్కరే నాయకుడు. అదే వైఎస్ జగన్. ఆయన ఇమేజ్ వైసీపీకి కొండంత అండ. జగన్ తోనె పార్టీ అంటూ సాగుతుంది. ఇపుడు ఎపుడూ నాయకులు అంతా అదే గట్టిగా నమ్ముకుని ముందుకు సాగుతున్నారు. అయితే వారికి కొంత ఊరట ఉపశమనం తమ పార్టీ అధినాయకుడు జగన్ జనంలోకి వెళ్తే కనుక జనాలు వెల్లువలా తరలివస్తున్నారు. అలాగే 40 శాతం ఓటింగ్ షేర్ పార్టీకి ఉంది. తొలి రెండేళ్ళలో కూటమి పట్ల ఎంతో కొంత వ్యతిరేకత ఉంది, మరో పది శాతం ఈ మూడేళ్ళ వ్యవధిలో సమకూర్చుకుంటే అధికారం తమదే అన్న ధీమా ఉంది. అయితే ఇవన్నీ ఆశలూ ఆరాటంగానే ఉంటాయి. రాజకీయాల్లో ఎపుడూ రెండు రెండూ కచ్చితంగా నాలుగు అయితే కానే కాదు, అందుకే వైసీపీలో కంగారు కలవరం చెలరేగుతున్నాయని అంటున్నారు. ఏపీలో టీడీపీ కూటమి అయితే 2029 ఎన్నికల్లో కలసే ఉంటుంది. విడిపోయే సమస్య అయితే లేదు, జనసేనలో అసంతృప్తి ఉందని వారు వేరుగా ఉంటారు అని వైసీపీ భావిస్తే మాత్రం పప్పులో కాలేసినట్లే. నిజానికి ఆ సంగతి ఆ పార్టీ పెద్దలకూ తెలుసు అని అంటారు. మరి కూటమిగా వస్తే ఒంటరిగా వైసీపీ పోరాటం చేస్తే ఓడించి గద్దెనెక్కడం సాధ్యమేనా అన్నది పెద్ద ప్రశ్న. మూడు పార్టీలకూ బలం ఉంటుంది. దాంతో ఎంత యాంటీ ఇంకెంబెన్సీ ఉన్నా వైసీపీ కంటే ఎక్కువగానే ఓటు షేర్ కూటమికి దక్కుతుందని విశ్లేషణలు ఉన్నాయి. పైగా చంద్రబాబు వ్యూహాలు పవన్ కళ్యాణ్ ఇమేజ్ ఆయన బలమైన సామాజిక వర్గం కేంద్రంలో బీజేపీ అండదండలు అన్నీ కూటమికి సానుకూల వాతావరణాన్నే అందిస్తాయని అంటున్నారు. మరి కూటమిని ఓడించాలి అన్నది అసాధ్యమా అంటే కాదు కానీ అది జరగాలి అంటే వైసీపీ వైపుగా భారీ ఎత్తున ఓటు సునామీనే జరగాలి. అలాంటి పరిస్థితి ఏపీలో ప్రస్తుతం ఉందా అన్నదే పెద్ద ప్రశ్న. ఇక వైసీపీలో ఉన్న మరో భయం ఏమిటి అంటే డీలిమిటేషన్ బిల్లు అని అంటున్నారు. ఈ బిల్లుని పార్లమెంట్ లో ఎలాగైనా ఆమోదింపచేసుకుని 2029 ఎన్నికలకు వెళ్లాలని కేంద్రంలోని బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఈ మధ్యనే తెలంగాణాకు చెందిన బీజేపీ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ మహిళా బిల్లు డీలిమిటేషన్ బిల్లు ఆమోదించుకుని 2029 ఎన్నికలకు వెళ్తామని ప్రకటించారు. దానిని బట్టి చూస్తే బీజేపీ పట్టుదల ఎంతగా ఉందో అర్ధం అవుతోంది. మరి ఆ బిల్లు కనుక చట్ట రూపం దాలిస్తే ఏపీలో కూటమి పార్టీలు నెత్తిన పాలు పోసినట్లే అని అంటున్నారు. ఇపుడున్న 175 సీట్లు కాస్తా ఏ 250 సీట్లుగానో అవుతాయి. అపుడు మిత్రులు మధ్య పొరపొచ్చాలు ఉండవు, అంతా హ్యాపీగా కలసి పోటీకి దిగుతారు అని అంటున్నారు. ప్రస్తుతం ఏపీలో ఉన్న అసెంబ్లీ సీట్లు మరింత చిన్నవిగా మారుతాయి. అంతే కాదు ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు నాలుగు మండలాలు ఉంటే వైసీపీకి మెజారిటీ వచ్చే మండలాలను వేరు చేసి రెండుగా చీలిస్తే రెండు చోట్ల ఆ పార్టీ ఓటమికి గురి అవుతుంది అన్నది కూడా ఉంది. అంతే కాదు మహిళా రిజర్వేషన్లు 33 శాతం కొత్తగా వస్తాయి. వాటిని కూడా ఎక్కడ ఇవ్వాలో కూటమి చేతుల్లో ఉంటుంది. అలాగే మామూలు రిజర్వేషన్ నియోజకవర్గాలలో కూడా మార్చాల్సి ఉంటుంది. అది కూడా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో వారికే అనుకూలం అవుతుందని అంటున్నారు. అలా వైసీపీ గెలిచే సీట్లు బలమైన నాయకులు ఉండే సీట్లు చెల్లా చెదురు అవుతాయన్న భయం అయితే ఆ పార్టీలో ఉందని అంటున్నారు ఇక చిన్న నియోజకవర్గాలుగా మారితే అధికార పార్టీకి గెలుపు మరింత ఈజీ అవుతుందని కూడా విశ్లేషిస్తున్నారు. ఇంత ఆందోళన వైసీపీ నేతలలో ఉంది అని ప్రచారంలో ఉన్నా కూడా వైసీపీ డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు ఇస్తోంది. మరి ఇది రాజకీయ అనివార్యత లేక మరేమిటి అన్నదే చర్చగా ఉంది. మరో వైపు చూస్తే కూటమికి అన్నీ మంచి శకునములే అన్నట్లుగా డీలిమిటేషన్ బిల్లు కనుక చట్ట రూపం దాలిస్తే వైసీపీకి అసలైన అగ్ని పరీక్ష మొదలవుతుందని అంటున్నారు. అయితే ప్రజలలో వ్యతిరేకత భారీ స్థాయిలో ఉన్నపుడు ఎన్ని ముక్కలుగా నియోజకవర్గాలను కొట్టినా అన్ని చోట్లా ఉండేది అదే ప్రజలు కాబట్టి కూటమిని ఓడించి వైసీపీని గెలిపిస్తారు అన్న నమ్మకంతో కూడా ఆ పార్టీ ఉంది అని అంటున్నారు.

## ఇంద్రకీలాద్రిపై ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ ప్రత్యేక పూజలు





**విజయవాడ పశ్చిమ ఆగష్టు 19 :(వార్త ప్రభ ప్రతినిధి)**ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు, ఆధ్యాత్మిక గురువు శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ బుధవారం నాడు ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానాన్ని సందర్శించారు. ఆయనతో పాటు మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన రవిశంకర్ గురూజీ కి దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), దేవస్థాన కార్యనిర్వహణాధికారి వీ.కే. సీనా నాయక్ మరియు పాలకమండలి (ట్రస్ట్ బోర్డ్) సభ్యులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. గురూజీ మరియు ప్రముఖుల పర్యటన నిమిత్తం ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం వారు అంతరాలయంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు వారికి వేదాశీర్వచనం పలకగా, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో సీనా నాయక్ అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు మరియు అమ్మవారి చిత్రపటమును గురూజీకి బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వర్షపు నీటి నిల్వలకు శాశ్వత పరిష్కారానికి చర్యలు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 19 :(వార్త ప్రభ ప్రతినిధి)**వర్షపు నీటి నిల్వలకు శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా విద్యాధరపురం, బైపాస్ రోడ్, ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్, హెచ్‌బీ కాలనీ, ఊర్మిళా సుబ్బారావు నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడుతున్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వర్షాకాలంలో బైపాస్ రోడ్డుపై వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికి శాశ్వత పరిష్కారం కల్పించే ఉద్దేశంతో రెండు సింగిల్ సెల్ బాక్స్ కల్వర్టుల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. చర్చ్ సెంటర్ వద్ద క్రాంబే రోడ్ నుండి ఊర్మిళా సుబ్బారావు నగర్ రోడ్డుకు బైపాస్ రోడ్డును దాటి 2.0 మీ ఐ 2.0 మీ పరిమాణంలో సింగిల్ సెల్ బాక్స్ కల్వర్టు నిర్మిస్తున్నారని తెలిపారు. అలాగే ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్ నుండి జోజి నగర్ రోడ్డుకు బైపాస్ రోడ్డును దాటి మరో 2.0 మీ ఐ 2.0 మీ సింగిల్ సెల్ బాక్స్ కల్వర్టును నిర్మిస్తున్నట్లు తెలిపారు. చర్చ్ సెంటర్ వద్ద నిర్మిస్తున్న కల్వర్టు 42 మీటర్ల పొడవుతో పాటు 46 మీటర్ల డ్రెయిన్‌ను కలిగి ఉండగా, దీని ద్వారా సుమారు 3,69,854 చదరపు మీటర్లు క్యాచ్‌మెంట్ ప్రాంతంలోని వర్షపు నీరు సులభంగా వెళ్లే అవకాశం ఉంటుంది. హెచ్‌బీ కాలనీ, కుందల బజార్, క్రాంబే రోడ్ ప్రాంతాలకు దీనివల్ల వరద ముప్పు తగ్గనుంది. జోజి నగర్ వద్ద నిర్మిస్తున్న బాక్స్ కల్వర్టు 42 మీటర్ల పొడవుతో పాటు 38.50 మీటర్ల డ్రెయిన్‌ను కలిగి ఉంటుంది. దీని ద్వారా సుమారు 2,21,000 చదరపు మీటర్లు క్యాచ్‌మెంట్ ప్రాంతంలోని వర్షపు నీరు వేగంగా పారుదల అవుతుంది. నాగయ్య హోటల్ సెంటర్, ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్, టెలిఫోన్ కాలనీ, లలితా నగర్ రోడ్, రైతు బజార్ రోడ్ ప్రాంతాల్లో నీటి నిల్వల సమస్యకు గణనీయమైన ఉపశమనం కలుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ పనులు పూర్తయిన అనంతరం వర్షపు నీరు వేగంగా డ్రెయిన్ల ద్వారా తరలిపోవడంతో రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం లభిస్తుందని కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. అధికారులు పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం హెచ్. బి.కాలనీలో గల అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు అక్కడికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎటువంటి సమస్యనైనా వెంటనే పరిష్కరించేటట్టుగా అధికారులు చర్యలు తీసుకోవాలని, అది కేవలం ప్రతిరోజు నోడల్ ఆఫీసర్లు పర్యటించి అక్కడున్న సమస్యలను గుర్తించడం వల్లే జరుగుతుందని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ గోపాల్ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి!

### లెనిన్ సెంటర్‌లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా




**విజయవాడ పశ్చిమ ఆగష్టు 19: (వార్త ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్, విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు అధ్యక్షతన ఈరోజు విజయవాడ లెనిన్ సెంటర్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. యుగంధర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో లక్షలాది మంది విద్యావంతులైన యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వశాఖల్లో, ప్రభుత్వరంగ సంస్థలలో పెద్ద సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎం.యుగంధర్ విమర్శించారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం వారి వెన్నుపోటు నైజానికి నిదర్శనం అని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, నిరుద్యోగులకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగుల వయోపరిమితిని పెంచడంతో పాటు నియామక ప్రక్రియల్లో పూర్తి పారదర్శకత పాటించాలని కోరారు. పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 11,639 కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి నియామకాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు ప్రతి జిల్లాలో ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వ రంగంలో పెట్టుబడులు పెంచాలని, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగాన్ని ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతున్నప్పటికీ ప్రభుత్వం సమస్య పరిష్కారంపై స్పష్టమైన కార్యాచరణ చేపట్టకపోవడం వల్ల ఉన్నత చదువులు చదువుకున్న యువత తీవ్ర ఆందోళనతో గిగ్ వర్కర్స్ గా మారి సరైన ఉద్యోగ భద్రతా, భరోసా లేకుండా బయన్దోళనలు మధ్య బతుకు బండి ఈడ్చేపరిస్థితి నెలకొన్నదని అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని, ఖాళీలను గుర్తించి దశలవారీగా కాకుండా సమగ్రంగా పూర్తి స్థాయిలో భర్తీ ప్రక్రియను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ యువతకు నెలకు 3000 నిరుద్యోగ భృతి ఇవ్వాలన డిమాండ్ చేసారు. నిరుద్యోగ యువత సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్ లో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత, విద్యార్థులు, యువజనులను సమీకరించి ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎం. యుగంధర్ హెచ్చరించారు. ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థి, యువత అనేక సమస్యలను ఎదుర్కొంటున కూడా ప్రభుత్వాలు కనీస స్పందన లేకుండా నిరంకుశంగా వ్యవహరిస్తూ వ్యవస్థలను అవినీతితో నింపి చేసిన అరకొర నియామకాల ప్రక్రియలో కూడా అవకతవకలు ఆరోపణలు రావడం ప్రభుత్వాల చేతకానితనానికి నిదర్శనం అని, ఈ సమస్యలపై ప్రశ్నించిన వారిపై ప్రభుత్వాల కక్ష సాధింపులు చర్యలు పూనుకొంటుందని ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా యువత, విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలు రానున్న రోజులో మరింత తీవ్రతరం కానున్నాయి అని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కరిసే మధు, షేక్ సుభాని, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సాయికుమార్ లు, వాలంటీర్ నాయకురాలు షైనీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఫ్ నగర నాయకులు సింగంశెట్టి మోహన ప్రసాద్, ఎన్.వెంకటేశ్వరరావు, శీరం రవి కుమార్, జి. క్రాంతి కుమార్, ఐ.ఆంజనేయులు, ఎస్.లాల్ మోహన్, సైకం రాము, ఎ. జనార్ధన్, కారెపు కార్తీక్, ఎస్. సరోజిని, తమ్మిన గణేష్, ఎల్. శివకుమార్, ఆసిరి రెడ్డి, రమణ, శివశంకర్, బాబీ, ఎఐఎస్ఎఫ్ నాయకులు జగదీష్, రంజిత్, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను పరిశీలించిన వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 19 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం గుంటూరులోని నాయుడుపేట ప్రాంతంలో ఉన్న జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను ఇంజినీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్లాంట్‌లో వ్యర్థాల నిర్వహణ, వ్యర్థాలను వేరు చేసే విధానం, సెన్సార్ల సహాయంతో వివిధ రకాల వ్యర్థాలను గుర్తించే సాంకేతికత, ఆధునిక యంత్రాలు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వ్యర్థాల నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్రక్రియను అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. జిందాల్ ప్లాంట్ జనరల్ మేనేజర్ రామకృష్ణ, తన సిబ్బందితో కలిసి ప్లాంట్‌లో జరుగుతున్న ప్రక్రియలను ముందుగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషనర్‌కు వివరించారు. అనంతరం వ్యర్థాల స్వీకరణ నుంచి వాటి శుద్ధి, వేరు చేయడం, ప్రాసెసింగ్, విద్యుత్ ఉత్పత్తి వరకు ప్రతి దశను క్షేత్రస్థాయిలో స్వయంగా చూపించి వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, విజయవాడ నగరంలో ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించుకుని వాటి నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే విధంగా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. విజయవాడలో సేకరించే వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడంతో పాటు, భవిష్యత్తులో ఆ విద్యుత్‌ను విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, ఎస్టేట్ విభాగం తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో వినియోగించుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రస్తుతం విజయవాడ నగరంలోని వ్యర్థాలను గుంటూరులోని ప్లాంట్‌కు తరలిస్తున్న విధంగానే, అవసరమైన సందర్భంలో ఇతర ప్రాంతాల నుంచి వ్యర్థాలను విజయవాడకు తీసుకువచ్చి నగరంలోనే వాటి నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. వ్యర్థాలను సమస్యగా కాకుండా వనరుగా మార్చే విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని, విజయవాడను మరింత పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించాలని కమిషనర్ సూచించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, పర్యవేక్షణ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) కే.దుష్యంత్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ గోపాల నాయక్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, జిందాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోవాలి



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 19 :(వార్త ప్రభ ప్రతినిధి)** విద్యార్థులు భవిష్యత్ లక్ష్యాలను నిర్ధేశించుకొని అడుగులు వేసినప్పుడు చక్కని విజయాలను అందుకుంటారని ఇండియన్ రైల్వేస్ విజయవాడ డివిజన్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సుస్రత్ ఎం మంద్రుప్కర్ అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమం ఆ కళాశాల సెమినార్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సుస్రత్ ఎం మంద్రుప్కర్ మాట్లాడుతూ విద్యార్థులు రోజువారీ జీవితంలో సమయపాలన, ప్రణాళిక, బాధ్యత, క్రమశిక్షణ వంటి అంశాలతో ముందుకు సాగాలన్నారు. తద్వారా ముఖ్యమైన జీవన నైపుణ్యాలు పెరుగుతాయని వివరించారు. భవిష్యత్‌లో ఏమి కావాలనుకుంటున్నారో ముందుగా నిర్ధేశించుకొని దానిని సాధించేందుకు అడుగులు వేయాలన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని గురించి భయపడకుండా దానిపై పట్టు సాధించినప్పుడు మరిన్ని విజయాలను సాధిస్తారని చెప్పారు. ప్రధానంగా కృత్రిమ మేథస్సును నిర్లక్ష్యం చేయవద్దని దానిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానంగా భావవ్యక్తీకరణ విషయంలో మంచి నైపుణ్యాలను సాధించాలని సూచించారు. కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్ నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. కళాశాలను పరిచయం చేస్తూ మంచి భవిష్యత్‌ను సొంతం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాన్ని సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఓ భానుశేఖర్ పర్యవేక్షించారు.

# బోధన తరగతి పరిధి దాటాలి



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 19:(వార్త ప్రభ ప్రతినిధి)** అధ్యాపకుల పాత్ర కేవలం తరగతి గదిలో పాఠ్యాంశాలను బోధించడానికి మాత్రమే పరిమితం కాకూడదని ప్రముఖ రచయిత, ఆంగ్లవిద్యా నిపుణులు చంద్రశేఖర్ బొడ్డపాటి అన్నారు. కెబిఎన్ కళాశాల ఐక్యుఎసి, ఆర్ అండ్ డి సెల్ సంయుక్త నిర్వహణలో బుధవారం కళాశాల అధ్యాపకులకు నైపుణ్యాభివృద్ధి -- శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రేరేపించడం, మార్గనిర్దేశం చేయడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం కూడా అధ్యాపకులు బాధ్యతల్లో భాగంగా ఉండాలన్నారు. ప్రభావవంతమైన బోధనకు సమర్థవంతమైన కమ్యూనికేషన్, సహానుభూతి, సృజనాత్మకత, వినూత్న ఆలోచనా విధానం, నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి ఎంతో అవసరమన్నారు. విద్యార్థుల అవసరాలు, ఆసక్తులు, అభ్యసన శైలులకు అనుగుణంగా విద్యార్థి-కేంద్రిత, వినూత్న బోధనా పద్ధతులను అధ్యాపకులు అనుసరించాలని సూచించారు. విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యం, ఆత్మవిశ్వాసం, విలువలు, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు, జీవితాంతం నేర్చుకునే తత్వాన్ని పెంపొందించడంలో అధ్యాపకులు కీలక పాత్ర పోషించాలన్నారు. తరగతి గది బోధనను విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి, భవిష్యత్ జీవితానికి అనుసంధానం చేయాల్సిన అవసరాన్ని ఆయన ఉదాహరణల ద్వారా వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ అధ్యాపకులకు బోధనను మరింత అర్థవంతంగా, ఆసక్తికరంగా, సృజనాత్మకంగా, ప్రభావవంతంగా మార్చేందుకు అవసరమైన ఆచరణాత్మక సూచనలు, కొత్త ఆలోచనలు చేయాలన్నారు. నాణ్యమైన విద్య, నిరంతర అధ్యాపక అభివృద్ధి, విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం లక్ష్యంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఐక్యుఎసి కో ఆర్డినేటర్ షమీమ్, ఆర్ అండ్ డి సెల్ డైరెక్టర్ డాక్టర్ కె.కిరణ్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సాయికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ పత్రాలు అందజేత



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 19 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్. ఓ. సి ) లను జారీ చేస్తున్నారు. ఎమ్మెల్యే , ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్,ఎన్టీఆర్ జిల్లా టీడీపీ యస్ సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పేటేటి రాజా మోహన్, క్రిస్టియన్ కౌన్సిల్ లీగల్ సెల్ చైర్మన్ చాట్లా రాజశేఖర్, దుర్గమ్మ గుడి ట్రస్ట్ బోర్డు మెంబర్ అవ్వారు శ్రీనివాసరావు తో కలిసి భవానిపురం, ఎన్డీయే కార్యాలయంలో బాధితులకు ఎల్ ఓ సీ పత్రాలను అందజేశారు...46 వ డివిజన్, లంబాడీ పేటకు చెందిన ఎం సాయికృష్ణ (39) రోడ్డు ప్రమాదం లో గాయపడి వైద్య సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 4 లక్షల 90 వేల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు .. 47 వ డివిజన్ కు చెందిన బీ మాధురి(42) అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 1 లక్ష 76 వేల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు..త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నేతలు దాడి మురళి కృష్ణ, ఏలూరి సాయి శరత్, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు...

# చిన్నారి అత్యవసర వైద్యం కోసం రూ 8.45 లక్షల ఎల్ ఓ సీ అందజేత



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 19 :(వార్త ప్రభ ప్రతినిధి)**భవాని పురం, ఎన్డీయే కార్యాలయంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో చిన్నారి శిశువు అత్యవసర వైద్యం కోసం కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ దాడి అప్పారావు తో కలిసి ఎల్ ఓ సీ అందజేశారు..కొత్తపేటకు చెందిన కే దివ్య (33) నవ జాత శిశువుకు జన్మనిచ్చిందిశిశువు మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ కొరకు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 8 లక్షల 45 వేల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు. సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# సదా స్మరించుకో!

అభాగ్యుల జీవితాల్లో
అనాథుల హృదయాల్లో
ప్రకాశించు సూర్యునిలా
అభయమిచ్చు యోధునిలా
వయసులోని పెద్దలతో
విద్య నేర్పు గురువులతో
మర్యాదగా నడుచుకో
గుండెల్లో పెట్టుకో
తల్లిదండ్రులను భువిలో
ఆత్మీయులను మదిలో
సదా గుర్తుపెట్టుకో
కృతజ్ఞతలు తెలుపుకో
మేలు చేసిన ఎవ్వరినీ
సహకరించే వేటినీ
బ్రతుకులో మరువవద్దు



నిర్లక్ష్యం చేయవద్దు

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# వై.జే.ఆర్,డి.ఎం.ఎస్. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో ముగిసిన కార్పొరేట్ వర్క్ షాప్.

## నిపుణులు కల్పించిన అవగాహన అద్భుతం..అతిథుల ప్రశంసలు

**మచిలీపట్నం,ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు విద్యార్థులు ఆ పెరిగే సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని అందుకు రోజువారీ నేర్చుకుంటున్న విద్యతో పాటు ఆయారంగాల్లో నిపుణుల సలహాలు,మెళుకువలు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతోఉందని బెంగళూరు కి చెందిన సాఫ్ట్వేర్ రంగ నిపుణురాలు (ఏ ఐ ఆటోమేషన్) చలాది దమయంతి ,నిపుణులు చలాది సతీష్ లు విద్యార్థులకు ఈరోజు జరుగుతున్న కార్పొరేట్ వర్క్ షాప్ లో సూచించారు.మచిలీపట్నంలో ని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల "వై జే ఆర్ డి ఎం ఎస్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్" కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకోసం గత మూడురోజులుగా డాసేతు ఏ ఐ,మరియు కోడ్ క్రాఫ్ట్ సంస్థల నిపుణుల సహకారంతో సోమవారం నుండి ప్రారంభమైన ఫ్రమ్ ప్రాంప్ట్ టు ప్రొడక్షన్ అన్న థీమ్ తో విద్యార్థులకు. ప్రాంప్ట్ ఇంజనీరింగ్ , ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, (ఏ ఐ) జెనరేటివ్ ఏ ఐ, మరియు ఎన్ 8ఎన్ ఆటోమేషన్ తదితర ఆధునిక సాఫ్ట్వేర్ విద్యారంగానికి సంబంధించి ఈ రోజు వర్క్ షాప్ లో కల్పించిన అవగాహన ఎంతో ఉపయుక్తంగా ఉందని, ఏ ఐ,ఆటోమేషన్ సబ్జెక్టుల మీద దమయంతి ,సతీష్ లు కల్పించిన వివరణాత్మక అవగాహన తమ విద్యార్జనకు ఎంతో ఉపయుక్తంగా. ఉంటుందని పలువిద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ. మూడురోజుల కార్పొరేట్ వర్క్ షాప్ లో మొదటిరోజు సాఫ్ట్వేర్ రంగ




నిపుణులు సురేష్ కుమార్ చెరుకూరి,(కో ఫౌండర్,కోడ్ క్రాఫ్ట్ ప్రై లిమిటెడ్ )ల్కో ఫౌండర్,మనోజ్ దాసరి, (స్ట్రాటజిక్ సైబర్ సెక్యూరిటీ మరియు టెక్నాలజీ లీడర్) చలాది సతీష్ (ఖఱ జూఫ్ష్ట్ర, పవర్ ఆటోమేట్,అ8అ, జెనరేటివ్ ఏ ఐ,మరియు ఏ ఐ పవర్డ్ ఆటోమేషన్ నిపుణులు) ఈ వర్క్ షాపులో ప్రారంభ రోజు అవగాహన వర్క్ షాప్ లో వారి కి సాఫ్ట్ వేర్ రంగంలో ఉన్న పై అంశాలలో సోదాహరణ వివరణ ఇచ్చారు.మూడవ ముగింపు రోజున సతీష్,దమయంతి లు కల్పించిన అవగాహన పట్ల విద్యార్థి,విద్యార్థినిలు సాఫ్ట్వేర్ రంగంలో ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లు,పోటీ తత్వం ఎలా అధిగమించి ఈ రంగంలో నిలబడటం ఎలా అన్న వివరణాత్మక అవగాహన తమకు ఎనలేని దిక్సూసి లా ఉందని తరచుగా ఇలాంటి నిపుణులతో ఈ సదస్సులు నిర్వహిస్తే తాము ఉపాధ్యా యులిస్తున్న శిక్షణతో పాటు మరింత మెలుకువలు నేర్చుకుని ఈ కళాశాలకు. ఉన్నత స్థాయిలో పేరుతెచ్చేలా తగిన ప్రజ్ఞ సాధించుటకు ఈ అవగాహన సదస్సులు తోడ్పడతాయని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ మూడురోజులపాటు జరిగిన వర్క్ షాప్ ను ప్రారంభ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వీరమాచినేని కిరణ్,ప్రిన్సిపాల్ డా.టి రవికుమార్,కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.సయ్యద్ సాదత్ అలీ,మరియు ఏ ఐ, ఎం ఎల్ విభాగాధిపతి ప్రొఫెసర్. ఎన్ సుష్మ,తదితరులు పాల్గొనగా మూడవరోజు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ నిపుణులు చలాది సతీష్ ,దమయంతి, దాసరి మనోజ్ లకు శాలువ మెమెంటో లతో సత్కరించారు.ఈ ముగింపోత్సవంలో ఇంజనీరింగ్ కాలేజ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వీరమాచినేని కిరణ్, ప్రిన్సిపాల్ డా.రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.నాగజ్యోతి, సి ఎస్ సి హెచ్ ఓ డి డా.సాదత్ అలీ ఏ ఐ ఎం ఎల్ హెచ్ ఓ డి ప్రొఫెసర్ ఎం.సుష్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తమ సందేశంలోవిద్యార్థులను కేవలం థియరీ పరిజ్ఞానానికే పరిమితం చెయ్యకుండా ప్రస్తుత ఐ టి అవసరాలకు తగినట్లు తమ విద్యార్థులను తీర్చి దిద్దేందుకు ఇలాంటి అనుభవజ్ఞులైన ఐ టి నిపుణులతో ఇలా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వై జే ఆర్ ,డి ఎంఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ యాజన్యమాన్యం నిర్ణయం విద్యార్థులకు తమవంతు చదువు చెప్పేసి వదలిపెట్టకుండా,వారి భవిష్యత్ కి కూడా నిర్వహిస్తున్నట్లు వారు ప్రసంగంలో హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.ఇలాంటి నిపుణుల అవగాహన సదస్సు నిర్వహించిన తీరు అభినందనీయమని ఎంతో ఉపయోగమన్నారు. వర్క్ షాప్ లో సాఫ్ట్వేర్ నిపుణుల ట్రైనింగ్ అద్భుతం అని వారు ప్రశంసించారు.

## ఎల్ఈడి ద్వారా ఎయిడ్స్ పై అవగాహన



**ఆత్మకూరు ఆగస్టు 19 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యములో సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆత్మకూరు లోని వివిధ గ్రామాలలో ఎల్ఈడీ వ్యాన్ ద్వారా ప్రజలకు హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై అవగాహన కలిగించినారు.ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది ఎలా వ్యాపించదు హెచ్.ఐ.వి ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి హెచ్.ఐ.వి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి హెచ్.ఐ.విఎయిడ్స్ క్షయ వ్యాధి సంబందం గూర్చి సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి ఏపిసాక్స్ యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అలానే చెడు వ్యసనాలకు డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు చెబుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో ఆత్మకూరు గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.కిరణ్మై హాస్పిటల్ సిబ్బంది సార్డ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ జె.రూత్ బేనోమి సునంద కవిత సుగుణ ఉమ అనూష మోబినా పాల్గొనినారు.

# శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఉదారత

## కళాశాల విద్యార్థులకు ఉచిత ఆర్వో ప్లాంట్‌తో తీరిన తాగునీటి కష్టాలు





**ఆత్మకూరు ఆగస్టు 19 (వార్తాప్రభ)** ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న 450 మంది విద్యార్థుల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. కళాశాలలో ఏళ్ల తరబడి వేధిస్తున్న మంచి నీటి కొరతను అధ్యాపక బృందం శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నిత్యాన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.జూలై 30న స్వయంగా కళాశాలను సందర్శించి సమస్య తీవ్రతను గ్రహించిన ఆయన త్వరితగతిన పరిష్కరిస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు.కేవలం 19 రోజుల వ్యవధిలోనే రూ. 2,00,000 స్వంత వ్యయంతో అధునాతన ఉచిత ఆర్వో జలశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందుబాటులోకి తెచ్చారు.ఈ సందర్భంగా కళాశాలకు విచ్చేసిన శ్రీ కంచి పరమేశ్వర రెడ్డికి ప్రిన్సిపల్ వాణిశ్రీ అధ్యాపకులు మరియు విద్యార్థులు సాధర స్వాగతం పలికారు.పూజా కార్యక్రమాల అనంతరం ఆయన రిబ్బన్ కట్ చేసి స్విచ్ ఆన్ చేయడం ద్వారా ఆర్వో వాటర్ ప్లాంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఆ తక్షణమే విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించి వారిదాహార్తినితీర్చారు.విద్యార్థుల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తూ ఇంతటి బృహత్కార్యాన్ని వేగవంతంగా పూర్తి చేసినందుకుగాను కళాశాల యాజమాన్యం ఆయనను పూలమాల శాలువాతో అత్యంత ఘనంగా సత్కరించింది. అనంతరం జరిగిన సమావేశంలో ట్రస్ట్ ప్రతినిధులు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేపడుతున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు.నిరంతర అన్నదానంతో పాటు నిరుపేద కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే ఇచ్చే రూ. 10,000 ఆర్థిక సాయం గిరిజన వివాహాలకు అందజేసే సారె మరియు రూ.10,000 నగదు ప్రోత్సాహకం విద్యా సంస్థల్లో నీటి ప్లాంట్ల ఏర్పాటు ప్రతిభావంతులైన విద్యార్థులకు అందజేసే బహుమతులు వంటి అనేక సత్కార్యాలను గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ప్రసంగిస్తూ తన చిన్నతనంలో సరైన వసతులు లేక ఎన్నో కష్టనష్టాలకోర్చి చదువుకున్నానని తెలిపారు. నేటి యువతకు ఇంటర్మీడియట్ రెండేళ్లు అత్యంత కీలకమైనవని ఈ సమయంలో కష్టపడితేనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లలో విలువైన సమయాన్ని వృథా చేయకుండా చదువుపై శ్రద్ధ పెట్టాలని హితవు పలికారు. ప్రైవేట్ కళాశాలల్లో లభించని అర్హత విజ్ఞానం నైపుణ్యం కలిగిన అధ్యాపకులు ప్రభుత్వ కళాశాలల్లో ఉచితంగా విద్యనందిస్తున్నారని, దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తనను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి తిరిగి సేవ చేసే దాతలుగా మారాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సీపీఆర్ పై అవగాహన ఉండాలి డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్







**ఆత్మకూరు ఆగస్టు 19 (వార్తాప్రభ)** అత్యవసర సమయాల్లో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) పై ప్రతి ఒక్కరికీ కనీస అవగాహన ఉండాలని అభిరామ్ ఆసుపత్రి ఎండీ డాక్టర్ కె.వి. శ్రావణ్‌కుమార్ సూచించారు.ఆయన ఆధ్వర్యంలో బుధవారం ఎల్ఆర్‌పల్లిలో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమంతో పాటు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ గుండెపోటు లేదా ఇతర కారణాలతో ఒక వ్యక్తి అకస్మాత్తుగా స్పృహ కోల్పోయి శ్వాస తీసుకోలేని పరిస్థితి ఏర్పడినప్పుడు వెంటనే స్పందించడం ఎంతో కీలకమన్నారు.అటువంటి సమయంలో అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో పాటు వైద్య సిబ్బంది వచ్చేలోపు సీపీఆర్ అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని వివరించారు. సీపీఆర్ ఎలా చేయాలి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలను ప్రజలకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు.అనంతరం నిర్వహించిన వైద్య శిబిరంలో స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.రక్తపోటు షుగర్ తదితర ఆరోగ్య సమస్యలను పరీక్షించి అవసరమైన వారికి వైద్యుల సూచనలు అందించారు.ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవా లని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి వైద్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు సమర్థవంతంగా స్పందించేందుకు అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్థానికులు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కోడూరులో విద్యుత్ అధికారులు తనిఖీలు..

### రూ: 8.51 లక్షల జరిమానా



**కోడూరు, ఆగస్టు 19 (వార్తా ప్రభ):**మండల పరిధిలోని పలు గ్రామాలలో గృహ, వాణిజ్య, ఆక్వా సర్వీసులను విద్యుత్ శాఖ వారు 29 ప్రత్యేక బృందాలలు గా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో అనుమతికి మించి అదనపు లోడ్ వాడుతున్న 292 సర్వీసులను గుర్తించి రూ. 8.51 లక్షల అపరాధ రుసుము విధించినట్లు, విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ వాసు, ఉయ్యూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బివి సుధాకర్ తెలిపారు. విద్యుత్ సౌర్యం నేరమని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. విద్యుత్ మీటర్లకు తప్పనిసరిగా సీల్ ఉండాలని లేనియెడల విద్యుత్ శాఖ అధికారులకు తెలియపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో అవనిగడ్డ డిప్యూటీ ఇంజనీర్ నాగరాజు కోడూరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపి చంద్ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదానమే విశిష్ట దానం

**మచిలీపట్నం ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మూడు సంవత్సరాలుగా ప్రతి నెలా సేవా కార్యక్రమాలు.. 300 మంది విద్యార్థులకు పౌష్టిక భోజనం అన్నదానమే విశిష్ట దానం అనే నినాదంతో గత మూడు సంవత్సరాలుగా ప్రతి నెలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నడికోట నగేష్, ఆయన కుమారుడు కృష్ణ ప్రసాద్ సేవాభావాన్ని చాటుకుంటున్నారు.తమ సేవా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మచిలీపట్నం మండలం శారదానగర్‌లోని విజయశ్రీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 300 మంది విద్యార్థులకు మాంసాహారంతో కూడిన పౌష్టిక భోజనాన్ని పంపిణీ చేశారు. గాడెల్లి డేవిడ్ పాఠశాలలో ఈ కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగా నడికోట నగేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యను అభ్యసించాలంటే పుస్తకాలతో పాటు పౌష్టికాహారం కూడా ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై ఏకాగ్రత సాధించగలరని పేర్కొన్నారు. అందుకే ప్రతి నెలా ఒక పాఠశాలను ఎంపిక చేసుకుని విద్యార్థులకు భోజనం అందిస్తున్నామని తెలిపారు."నేటి బాలలే రేపటి భారత పౌరులు. బాలతరం పౌష్టికంగా ఉంటేనే భవిష్యత్ భారతం బలంగా ఉంటుంది" అని నగేష్ అన్నారు.గత మూడు సంవత్సరాలుగా నిరంతరాయంగా ప్రతి నెలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల ఆకలి తీర్చడంతో పాటు సమాజానికి సేవాభావాన్ని చాటుతున్న నడికోట నగేష్, కృష్ణ ప్రసాద్‌లను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల ఆరోగ్యమే సంస్థకు బలం

## - అమర రాజా వార్షిక వైద్య పరీక్షలు ప్రారంభం






**తిరుపతి, ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఉద్యోగుల ఆరోగ్యం, సంక్షేమం, నివారణాత్మక వైద్య సంరక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ అమర రాజా సంస్థ వార్షిక వైద్య పరీక్షలు--2026 కార్యక్రమాన్ని బుధవారం అమర హాస్పిటల్ భాగస్వామ్యంతో ప్రారంభించింది. ఉద్యోగుల్లో ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన వైద్య సహాయాన్ని సకాలంలో అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా సంస్థ పేర్కొంది.ఈ ఏడాది వార్షిక వైద్య పరీక్షల్లో తొలిసారిగా 45 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ఉద్యోగులకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను ప్రవేశపెట్టారు. నివారణాత్మక ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు.కార్యక్రమ ప్రారంభోత్సవంలో అమర హాస్పిటల్ చైర్మన్ డా. ప్రసాద్ గౌరినేని, మేనేజింగ్ డైరెక్టర్ డా. రామాదేవి గౌరినేని, సీవోవో శ్రీమతి భాగ్యలక్ష్మి, అమర రాజా సీఎస్ఓ శ్రీ ప్రశాంత్ తివారీ, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. చంద్రబాబు, హెడ్-- షేర్డ్ సర్వీసెస్ శ్రీ నళిని కుమార్, మంగళ్ ఇండస్ట్రీస్ సీఈఓ శ్రీరామ్ ఎస్వీ, గల్లా ఫుడ్స్ బిజినెస్ హెడ్ శ్రీరామ్ వై. తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. ప్రసాద్ గౌరినేని, డా. రామాదేవి గౌరినేని మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్యం వ్యక్తిగత సంక్షేమానికే కాకుండా సురక్షితమైన, ఉత్పాదకమైన, సుస్థిరమైన సంస్థ నిర్మాణానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు.వార్షిక వైద్య పరీక్షలు--2026లో మరో ప్రత్యేక కార్యక్రమంగా లి'వైటాలిటీ ఇండెక్స్'లిను ప్రవేశపెట్టారు. దీని ద్వారా ఉద్యోగులు తమ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకోవడంతో పాటు, గతంలో నిర్వహించిన వైద్య పరీక్షల ఫలితాలతో తాజా ఫలితాలను పోల్చుకుని ఆరోగ్య పురోగతిని తెలుసుకునే అవకాశం కలుగుతుంది.దేశవ్యాప్తంగా సుమారు 24,020 మంది ఉద్యోగులు ఈ ఏడాది వైద్య పరీక్షలకు అర్హులుగా ఉండగా, సంస్థకు చెందిన ఐదు తయారీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అమర హాస్పిటల్, అమర రాజా సంస్థల సమన్వయంతో కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం, నివారణాత్మక వైద్య సంరక్షణపై అవగాహన కల్పించడం, ఆరోగ్యవంతమైన ఉద్యోగ బృందాన్ని నిర్మించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, 'వైటాలిటీ ఇండెక్స్' వంటి కొత్త కార్యక్రమాల ప్రవేశంతో ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణకు అమర రాజా సంస్థ మరింత ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఉద్యోగుల ఆరోగ్యం కేవలం వైద్యపరమైన అంశం మాత్రమే కాకుండా సంస్థకు అత్యంత కీలకమైన ప్రాధాన్యత అనే నిబద్ధతను వార్షిక వైద్య పరీక్షలు--2026 మరోసారి చాటిచెప్పాయి.

# పేద కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ అండ

## - టి.డీ.పి.జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఆపన్నహస్తంగా నిలిచింది. కానూరు పంచాయతీ పరిధిలోని సారంగిపాలెం గ్రామంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన పెదసింగు సుబ్రహ్మణ్యం కుటుంబానికి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం 79,400 రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం సంతోషకరమన్నారు. ఆపద సమయంలో పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో పెద్ద జబ్బులకు నగదు రహిత వైద్య సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. వైద్య ఖర్చులు భరించలేని పేదలకు ప్రభుత్వ పథకాలు ఎంతో తోడ్పాటునిస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పీత రాము, గోపు వెంకటరమణ, పెదసింగు వెంకటరమణ, మోకా నాగరాజు, పెదసింగు బుజ్జిబాబు, శేరూ లక్ష్మీ, పెదసింగు వాకలయ్య, పెదసింగు నాగార్జునతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వడ్డెర్లకు రాజకీయ గుర్తింపు తెచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే

### వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుంజ శ్రీనివాసు




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 19(వార్తా ప్రభ ప్రతినిధి):**రాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత వై.యస్.జగన్మోహన్ రెడ్డి చెందుతుందని,వడ్డెర సామాజికవర్గానికి చరిత్రలో మొదటిసారి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చానని చంద్రబాబు నాయుడు మాట్లాడడం హాస్యాస్పదమని కొండపల్లి మున్సిపల్ వైసీపీ ఫ్లోర్ లీడర్, వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి గుంజ శ్రీనివాసు విమర్శించారు.2019 ఎన్నికల్లో రిటైర్డ్ డీఐజీ చంద్రగిరి ఏసురత్నం గుంటూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించారని ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోతే తిరిగి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి ఆ పదవిలో ఉండగానే ప్రతిష్టాత్మక గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ గా వరుసగా రెండు పర్యాయాలు అవకాశం కల్పించి వడ్డెర సామాజిక వర్గాన్ని గౌరవించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు.నాలుగు సార్లు ముఖ్యమంత్రి, 45 సంవత్సరాల అనుభవం ఉన్న చంద్రబాబు, మొదటిసారి ముఖ్యమంత్రి అయిన మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి మా సామాజిక వర్గానికి తన ఐదేళ్ల పదవీకాలంలో ప్రాధాన్యత ఇవ్వడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఈ రోజున వడ్డెర్లకు ఎమ్మెల్సీ ఇచ్చారు తప్ప మా మీద ప్రేమతో ఇవ్వలేదనే విషయం జగమెరిగిన సత్యమన్నారు. చంద్రబాబుకు వడ్డెర సామాజిక వర్గం పట్ల గౌరవం ఉంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్, కార్పొరేషన్ మేయర్ పదవులు ఇచ్చి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.

## ఎంపీటీసీ సెగ్మెంట్ల ముసాయిదా జాబితా ప్రదర్శన...



**గుడ్లవల్లేరు:ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ సెగ్మెంట్ల ముసాయిదా జాబితాను ప్రదర్శన ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ బుధవారం నోటీస్ బోర్డులో ప్రదర్శించారు. ఎంపీటీసీ నియోజకవర్గాలకు సంబంధించిన ముసాయిదా జాబితాను అధికారులు ప్రచురించారు. ఈ సందర్భంగా సంబంధిత ముసాయిదా జాబితాను ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచారు. జాబితాలో ఏవైనా అభ్యంతరాలు, సవరణలు లేదా ఇతర సమస్యలు ఉంటే సంబంధిత నిబంధనల ప్రకారం అధికారులకు తెలియజేయాలని సూచించారు. ముసాయిదా జాబితా ప్రచురణ ప్రక్రియను అధికారులు పరిశీలించి, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతతో పాటు ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టారు. ఎంపీడీఓ ఇమ్రాన్‌తో పాటు సీనియర్ అసిస్టెంట్ పి.స్వరూప్, జూనియర్ అసిస్టెంట్ పోలుకొండ బలరామ్ తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం



**కోడూరు, ఆగస్టు 19 (వార్తా ప్రభ):**కోడూరు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజలకుమరియు రామకృష్ణాపురం సబ్ స్టేషన్ లోని ఊటగుండం మరియు బస్వన్నపాలెం గ్రామ ప్రజలకి నేడు 20-08-2026న=ఖూూ పనులలో భాగంగా అవనిగడ్డ నుండి కోడూరు కి వచ్చే 33 కేవీ లైన్ లో పోల్స్ వర్క్ కారణం గా ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఉయ్యూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వి.సుధాకర్ తెలిపారు .

# సీఐ సుబ్రహ్మణ్యంకు ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ కార్యవర్గం సత్కారం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 19(వార్తా ప్రభ ప్రతినిధి):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్ స్పెక్టర్ సుబ్రహ్మణ్యంను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ సభ్యులు. దుశ్శాలువాతో పుష్పగుచ్ఛంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ హఫీజ్ ఖాద్రీ, కార్యదర్శి డేవిడ్ రాజ్ మాట్లాడుతూ ప్రజా సేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని సేవా పురస్కారం అందుకోవటం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు, పదోన్నతులు, ప్రశంసలు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం సాయిబాబా గుడి ధర్మకర్త రాంబాబు సాయిబాబా కండువాతో సీఐను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బాషా, ఉపాధ్యక్షుడు సురేష్, నాగరాజు, క్రాంతి, మురళి పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ వద్ద రైతుల ఆందోళన



**సంగం,ఆగస్టు 19(వార్త ప్రభ ప్రతినిధి) :** సంగం సబ్‌స్టేషన్ వద్ద కావలి కాలువ రైతులు ఆందోళన చేపట్టారు.వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సక్రమంగా సరఫరా చేయడం లేదంటూ నిరసన తెలిపారు. అధికారులు ఏకపక్షంగా విద్యుత్ కోతలు విధిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కావలి కాలువ కింద సుమారు 30 ఏళ్లుగా చిన్న, సన్నకారు, కౌలు రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. వారానికి మూడు రోజులు విద్యుత్ ఇచ్చి, నాలుగు రోజులు కోత విధించడం వల్ల పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. సుమారు 15 వేల ఎకరాల సాగుపై విద్యుత్ కోతల ప్రభావం పడుతోందని తెలిపారు. రాత్రి 12 గంటల తర్వాతైనా పాత పద్ధతిలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించకపోతే పురుగుమందు డబ్బాలతో సుమారు 150 మంది రైతులతో సబ్‌స్టేషన్‌ను దిగ్బంధిస్తామని రైతులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్లకు సత్కారం

**" ఢిల్లీ మెండు చక్రపాణి చేతుల మీదుగా పురస్కారం**





**హనుమాన్ జంక్షన్,మచిలీపట్నం, ఆగస్టు 19(వార్తాప్రభ)**187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్) ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దివిసీమకు చెందిన సీనియర్ జర్నలిస్ట్, ఫోటోగ్రాఫర్ సింహాద్రి కృష్ణప్రసాద్, పెడన పట్టణానికి చెందిన వీడియో జర్నలిస్ట్ పి.వి. రమణలను ఘనంగా సత్కరించారు."పెన్ "యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బడే ప్రభాకర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ రైల్వే సంస్థ ఇర్కాన్ ఇంటర్నేషనల్ (ఢిల్లీ) అదనపు జనరల్ మేనేజర్, ఢిల్లీ తెలుగు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మెండు చక్రపాణి హాజరై జర్నలిస్టులను సత్కరించారు.ఫోటోగ్రఫీ, జర్నలిజం రంగాల్లో వారు అందిస్తున్న దీర్ఘకాలిక సేవలను అభినందించారు.కార్యక్రమంలో విద్యావేత్త కొండవీటి ఈశ్వరరావు, వైద్యశాఖ ఈఈ మెండు లింగయ్య నాయుడు, ప్రముఖ న్యాయవాదులు ఎం. దుర్గాప్రసాద్, సోడిశెట్టి బాలాజీరావు, బడే జీవన్,మెండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువతా తస్మాత్ జాగ్రత్త...



**గుడ్లవల్లేరు:ఆగష్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** యువకులు వ్యసనాల ఊబిలో మాదకద్రవ్యాల మత్తులో నిర్వీర్యం కాకూడదని మచిలీపట్నం బ్రహ్మకుమారి సమన్వయకర్త, నషా ముక్త భారత్ కన్వీనర్ కవిత అక్కయ్య అన్నారు. గుడ్లవల్లేరు ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాఠశాలలో బుధవారం మాదకద్రవ్యాల ప్రమాదంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 2047వ సంవత్సరానికి భారత దేశాన్ని ప్రపంచంలో అగ్ర దేశంగా చేయడానికి విప్లవాత్మక చర్యలు కొనసాగుతున్నాయని కవిత అక్కయ్య చెప్పారు. ఈ తరుణంలో జనాభాలో దాదాపు 60శాతం పైగా ఉన్న 13, 14 సంవత్సరాల నుండి 25, 26 సంవత్సరాలు ఉన్న యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. ఉన్నత విద్యావంతులై, ఉత్తమ సంస్కారవంతులై, వ్యక్తిగత, కుటుంబ జీవితాలను, దేశ భవిష్యత్తును పరిరక్షించుకోవాలని తెలియజేశారు. అనంతరం 280 మంది విద్యార్థిని విద్యార్థులతో మత్తు పదార్థాలు వ్యసనాల బారి పడకుండా ఉండాలని ర్యాలీని చేపట్టారు. నషా ముక్త భారత్ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వీఏ కుంజు మన్, డైరెక్టర్ ఎన్.శ్రీనివాసమూర్తి, వైస్ ప్రిన్సిపల్ జీఎం సత్యబాబు, ఈగల్ క్లబ్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టెట్ నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి...- యు.టీ.ఎఫ్





**పెనుగంచిప్రోలు - ఆగస్టు 19( వార్త ప్రభ )** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెనుగంచిప్రోలు మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశం 2026-27 విద్యా సంవత్సరం నకు గాను పెనుగంచిప్రోలు లో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అలవాల సుందరయ్య మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కృష్ణ .గుంటూరు జిల్లాల టీచర్ ఎమ్మెల్సీగా పిడిఎఫ్ బలపరిచిన ఎం హనుమంతరావు కి యూటీఎఫ్ సంపూర్ణ మద్దతును తెలియజేసినట్లు ఉపాధ్యాయుల వాణిని శాసనమండలిలో వినిపించుటకు, ఉద్యోగుల సమస్యలను లేవనెత్తుటకు ఉద్యోగులకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అవసరం ఎంతైనా ఉందన్నారు., కావున ఎం హనుమంతరావుని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయినిపైన ఉన్నదని, కార్యకర్తలు ప్రతి విషయంలోనూ ముందుండి గెలుపుకు కృషి చేయాలని కోరారు, ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలోని ఉపాధ్యాయులు జులై 2023 నుండి అమలు కావలసిన పన్నెండవ పి ఆర్ సి ని అమలు చేయకుండా తాత్సారం చేస్తుందని,..,కనీసం చైర్మన్ కూడా నియమించలేదని దీనివలన ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని, పిఆర్సి చైర్మన్ ను తక్షణమే నియమించి ఇంటీరియర్ రిలీఫ్ 30% ప్రకటించాలని , ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించడానికి విద్యాహక్కు చట్టం 23 (1) ని సవరించుటకు కేంద్ర ప్రభుత్వంతో కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని సవరణ చేయించుటకు కృషి చేయాలని, తద్వారా 30 సంవత్సరాలు సర్వీస్ చేసిన ఉపాధ్యాయుల్లో నెలకొన్న ఆందోళన పరిష్కృతం అవుతుందని, దీని యొక్క ఆవశ్యకతను కూటమి ప్రభుత్వం గుర్తించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. శ్రీమతి పి లీల మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బకాయిలు సరెండర్ లీవ్ తదితరాలు విడుదల చేయాలని, డిమాండ్ చేశారు. ఈ సందర్భంగ సహాధ్యక్షులు కృష్ణయ్య మాట్లాడుతూ పదవి విరమణ చేసిన ఉద్యోగులకు రావలసిన గ్రాట్యుటీ, కమ్యూటేషన్ వంటివి విడుదల చేయాలని, నిలుపుదల చేసిన లీవ్ ఎన్కాష్మెంట్ సైట్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల సుందరయ్య , ఎన్నికల అధికారిగా ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు మన్నేపల్లి కృష్ణయ్య , ఎన్నికల పరిశీలకులుగా పి లీలా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గా వ్యవహరించి నూతన కమిటీ ఎన్నిక జరిపారు.. నూతన అధ్యక్షులుగా నందం భారతి , ప్రధాన కార్యదర్శిగా చాగర్లరామారావు, గౌరవాధ్యక్షులుగా పాము నాగేశ్వరరావు సహాధ్యక్షులుగా జామ మోహన్ రావు సహాధ్యక్షరాలుగా షేక్ షాహినా బేగం , కోశాధికారిగా మంగినేని రామకృష్ణ, కార్యదర్శులుగా బి వెంకటేశ్వరరావు, బి.నవకోటయ్య, డి రవీంద్ర కుమార్, ఎం సూర్యనారాయణ, టి చరిత భాను, బిట్ర వెంకటరమణ, యలగందు కిషోర్ లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం జిల్లాలో ఉపాధ్యాయులకు పలు సేవలు అందిస్తున్న ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు మన్నేపల్లి కృష్ణయ్య ని ఇటీవల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ ముండ్లపాడు నుండి పదవి విరమణ పొందిన మంద స్వరూప రాణి మన్నెపల్లి కృష్ణ య్య కీ కొత్త వస్త్రాలను బహుకరించి, దుశాలుల తో సత్కరించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ ప్రైమర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జిల్లేపల్లి సుధానంద్ కార్యదర్శులు బీవీ రమణ బి వెంకటేశ్వర నాయక్.బి నవకోటయ్య యలగందు కిషోర్ చౌగోని శ్రీనివాసరావు జామ మోహన్ రావు మంగినేని రామకృష్ణ ఉద్యోగులు పాల్గొన్నారు....

## విద్యా పాఠ్యప్రణాళికలలో మానవ విలువలను పెంపొందించే

# అంశాలను ప్రవేశపెట్టాలి



**-అసిస్టెంట్ ప్రొఫెసర్ బంటుమిల్లి డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ పామర్తి లీలావతి**



**విజయవాడ, ఆగష్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** విద్యా పాఠ్యప్రణాళికల లో మానవ విలువలను పెంపొందించే అంశాలను ప్రవేశపెట్టాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ బంటుమిల్లి డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ పామర్తి లీలావతి అన్నారు. బుధవారం స్థానిక శ్రీ దుర్గామల్లేశ్వర సిద్దార్ధ మహిళా కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగంఆధ్వర్యంలో ప్రపంచ మానవతావాద దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక సాధికారత,ఆధునిక సంఘర్షణలు అంశం పై ప్రసంగించారు.పరుగులు పెడుతున్న సాంకేతిక ప్రవాహం నుంచి యువతను మరలించాలంటే వారికీ నైతిక విలువలతో కూడినసమాజం పట్ల అవగాహన కల్పించాలని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా యువతకు మాదకద్రవ్యాలు, మానవ అక్రమరవాణా, కలుషిత ఆహారపు అలవాట్లు తప్పుదారి పట్టిస్తున్నాయని అన్నారు.ఇటువంటి దుర్వసనాలను నిర్మూలించే విధంగా సమాజంలో మార్పు రావాలన్నారు.ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం అధికార దాహన్ని విడచి మానవత్వ విలువలను, మానవ సంబంధాలను పెంపొందించే దిశగా సమాజాన్ని తీర్చిదిద్దాలని సూచించారు.దీనికి ప్రభుత్వం ఒకటే బాధ్యత కాదని, సమాజంలోని ప్రజలందరూ కూడా మమేకమై మనవీయ సంబంధాలను పెంపొందించుకోవాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్డాక్టర్ పి. వి.దుర్గావతి మాట్లాడుతూ నీఫు మీడియా ప్రభావం వల్ల యువత మానవత్వపు విలువలను మరచి ఇతర వ్యాసనాలకు గురవుతున్నారని అన్నారు. దేశ భవిష్యత్తు యువత భుజస్కందాలపై ఆధారపడింది కాబట్టి వారు బాధ్యతలను విస్మరించకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పద్మజ, అధ్యాపకురాలు జె. హన్నా, అధ్యాపకులు,రాజనీతి శాస్త్ర విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# యలమర్రు గ్రామ పంచాయితీ పూర్వపు కార్యదర్శి రావి శ్రీనివాసరావు నిర్బంధ పదవీ విరమణ.

- లోకాయుక్త జస్టిస్ పి.రజనీకి నివేదిక సమర్పించిన రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే .
- యలమర్రుగ్రామపంచాయితీలో 35 లక్షల 53 వేల 959/-ల నిధుల దుర్వినియోగం.
- అవినీతిపై 2024లో లోకాయుక్త కు ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్.



**అవనిగడ్డ: ఆగష్టు 19(వార్తాప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, యలమర్రు గ్రామ పంచాయితీలో 35 లక్షల 53 వేల 959/-లు నిధులు దుర్వినియోగం చేసిన విషయం విచారణలో ఋజువు కావడంతో రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ కమీషనర్ వి.ఆర్. కృష్ణతేజ మైలవరపు, యలమర్రు గ్రామ పంచాయితీ కార్యదర్శి రావి శ్రీనివాసరావును నిర్బంధ పదవీ విరమణ కు ఉత్తర్వులు జారీ చేస్తూ, ఈ మేరకు రావి శ్రీనివాసరావుకు కృష్ణాజిల్లా, పంచాయితీ అధికారి ద్వారా షోకాజ్ నోటీస్ జారీ చేశారు. 2024లో రావి శ్రీనివాసరావు అవినీతిపై ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్, లోకాయుక్త జస్టిస్ పి.రజనికి పిర్యాదుచేయటం జరిగింది.యలమర్రు గ్రామ పంచాయితీ నిధులు రూ 19 లక్షల 47 వేల 639 /-లను, అలాగే నిభంధనలకు విరుద్ధంగా రూ 16లక్షల 6వేల 320/-ల నిధులను డ్రా చేయటం జరిగింది.2020-21 సం॥రంలో 14వ ఆర్థిక సంఘం నిధులు సున్నం, బ్లీచింగ్, పంపు సామాన్లుల పేరుతో రూ 15లక్షల 16వేల 320/-ల నిధులను డ్రా చేయటం జరిగింది. 2019-20, సం॥రంలో రూ 6 లక్షల 61 వేల 935/-ల పంచాయితీ పన్నుల నిధులను ఖజానాకు జమ చేయకుండా దుర్వినియోగం చేయటం జరిగింది.ఈ మేరకు రాష్ట్రపంచాయితీ రాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే లోకాయుక్తకు నివేదికను సమర్పించటం జరిగింది.జీ.వో. ఎమ్.ఎస్.నెం. 25 సాధారణ పరిపాలన శాఖ తేది:03.02.2004, ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సర్వీసుల నిబంధనవాళి రూల్ నెం.9 ప్రకారం నిర్బంధ పదవీ విరమణ ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు పంచాయితీ రాజ్ శాఖ కమీషనర్ వి.ఆర్. కృష్ణతేజ మైలవరపు తన ఆదేశాలలో పేర్కొన్నారు. 2018-19లో యనమలకుదురు గ్రామపంచాయితీలో లక్షలాధి రూపాయల అవినీతికి పాలడినందుకు అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ రఘునందన రావు, కార్యదర్శి రావి శ్రీనివాసరావును సస్పెండ్ చేయటం జరిగిందని తదుపరి గోసాల గ్రామపంచాయితీలో కూడా రావి శ్రీనివాసరావు లక్షలాధి రూపాయల అవినీతికి పాల్పడ్డారని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకం



**హనుమాన్ జంక్షన్, ఆగస్టు 19 (వార్తాప్రభ)**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని నాయకులు అన్నారు. ఇది కేవలం రిజర్వేషన్లకు సంబంధించిన నిర్ణయం మాత్రమే కాదని, బీసీలకు రాజకీయ సాధికారత, సామాజిక గౌరవం కల్పించే మహత్తర నిర్ణయమని పేర్కొన్నారు.ఈ నిర్ణయం ద్వారా రాబోయే రోజుల్లో వేలాది మంది బీసీలు క్షేత్రస్థాయి నాయకులుగా ఎదిగే అవకాశం కలుగుతుందని తెలిపారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ హనుమాన్ జంక్షన్ సెంటర్‌లో నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ నిర్ణయం కీలకమైన అడుగని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం లభించడం ద్వారా గ్రామస్థాయి నుంచి నాయకత్వం ఎదిగే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, జనసేన గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త చల్లమలశెట్టి రమేష్ బాబు, టీడీపీ టౌన్ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస్, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు చింతల అప్పారావు, కానుమోలు పీఏసీఎస్ అధ్యక్షులు దన్నే దుర్గారావు, అర్వేపల్లి సూరిబాబు, బెజవాడ కృష్ణ, కాకుల శ్రీను, తాడిశెట్టి శ్రీను, అమృతవల్లి సూర్యనారాయణ, అక్కినేని ధర్మరాజు, ముత్యాల సువర్ణరాజు, ఏఎంసీ డైరెక్టర్ గార్లపాటి రాజేశ్వరరావు, కొనకల్ల దుర్గారావు, భీమవరపు పాండురంగారావు, పూడి శివ, గండి శ్రీనివాసరావు, గరికిపాటి వెంకన్న, బేతా శేషు, జంపన హరికృష్ణ, మద్దాల నాగేశ్వరరావు, రంగారావు, అచ్చెన వెంకటేశ్వరరావు, రాయి మల్లిఖార్జునరావు, మొవ్వ వేణుగోపాల్, పొట్లూరి ఫణి తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్డెర ఎమ్మెల్సీ నామినేషన్‌పై హర్షం.. చంద్రబాబుకు పాలాభిషేకం.




**మచిలీపట్నం ఆగష్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వడ్డెర సామాజిక వర్గానికి చెందిన అనంతపురం జిల్లా దలవాయి రమాదేవిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేయడంపై మచిలీపట్నం వడ్డెర సామాజిక వర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం బలరామునిపేటలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వడ్డెర సామాజిక వర్గ నాయకులు మాట్లాడుతూ తమ సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ పదవి కల్పించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెరలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.వడ్డెర సామాజిక వర్గానికి రమాదేవి ఎమ్మెల్సీగా నామినేట్ కావడం తమకు గర్వకారణమని, భవిష్యత్తులో వడ్డెరల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత లభిస్తుందనే నమ్మకం ఉందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేముల దుర్గారావు, శివరాత్రి నాగరాజు, వేముల అంజి, ఆలకుంట్ల వీరన్న, బోసు దుర్గారావు, బందారు నాగరాజు, బత్తుల దుర్గారావు, గొర్రెపాటి గోపీచంద్, క్లస్టర్ ఇన్‌చార్జి పళ్ళపాటి సుబ్రహ్మణ్యం, 50వ డివిజన్ ఇన్‌చార్జి నాగరాజు, వడ్డెర సంఘం నాయకులు, సామాజిక వర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అవసరం మేరకే సెల్ ఫోన్ వినియోగించాలి



**కోడూరు, ఆగష్టు 19 (వార్తా ప్రభ):**విద్యార్థులు అవసరం మేరకే సెల్ ఫోన్ వినియోగించాలని, గేమ్స్ ఇతర ఇతర ప్రైవేట్ వెబ్సైట్స్ ఓపెన్ చేయరాదని కోడూరు ఎస్సై చాణక్య సూచించారు.బుధవారం మండల పరిధిలోని లింగారెడ్డిపాలెం జిల్లా పరిషత్ పాఠశాల నందు జన చైతన్యం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ, గుడ్ టచ్, బ్యాడ్ టచ్,డ్రగ్ అడిక్షన్, శక్తి యాప్ సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.రోడ్డుకు ఎడమవైపున మాత్రమే ప్రయాణం చేయాలి. చెడు వ్యసనాలకు, మత్తు పానీయాలకు, దూరంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం..

**-టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి ,ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**అదిలాబాద్ ఆగస్టు 19 (వార్తా ప్రభ).**పేదల సొంత ఇంటికలను ఇందిరమ్మ పథకం ద్వారా సాకారం చేస్తుందని అన్నారు.కరంజి గ్రామానికి చెందిన బిక్కి లక్ష్మి - గంగన్న దంపతులకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయగా,బుధవారం గృహప్రవేశ వేడుకలో టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ

# నితిన్ నబిన్‌ను కలవడం నా జీవితంలో మైలురాయి

**:: షేక్ సర్దార్ హుస్సేన్**



**విశాఖపట్నం,ఆగష్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ను కలవడం తన జీవితంలో మైలురాయిగా మైనార్టీ మోర్చా కో కన్వీనర్ షేక్ సర్దార్ హుస్సేన్ పేర్కొన్నారు. మధురవాడ వైజాగ్ కన్వెన్షన్లో బీజేపీ అధ్యక్షులు నితిన్ నబిన్ ని బీజేపీ ఆంధ్రప్రదేశ్ మైనార్టీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్ షేక్ సర్ధార్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్రానికి తొలిసారిగా విచ్చేసిన ఆయనను కలవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని సర్ధార్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా నబిన్ చేతుల మీదుగా పట్టు కండువా వేయించుకుని, ఆత్మీయంగా కరచాలనం తీసుకుని గౌరవం పొందడం తనకు లభించిన అరుదైన అవకాశంగా భావిస్తున్నానన్నారు.తన రాజకీయ గురువు రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ భాషా ఆధ్వర్యంలో ఈ అవకాశం లభించడం గర్వకారణం అన్నారు. ఆనందంగా ఉందని సర్ధార్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ సంఘటన తన రాజకీయ జీవితంలోనే కాకుండా, వ్యక్తిగత జీవితంలో కూడా ఒక మైలురాయిగా, మరపురాని జ్ఞాపకంగా ఎప్పటికీ నిలిచిపోతుందని పేర్కొన్నారు.

# ఒక ఛాయాచిత్రం.. వెయ్యి మాటల భావం

● క్షణాన్ని బంధించి.. శాశ్వత జ్ఞాపకంగా నిలిపే కళ ఫొటోగ్రఫీ ● సంఘటనలకు సజీవ సాక్ష్యాలుగా ఛాయాచిత్రాలు ● సమాజంలో ఫొటో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకం ● ప్రతిఒక్కరికీ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు ● ఫొటోగ్రఫీ పోటీల విజేతలకు నగదు బహుమతులు, సత్కారం ● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ






**విజయవాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** ఒక ఛాయాచిత్రం.. వెయ్యి మాటల భావానికి ప్రతిరూపమని, ఒక క్షణాన్ని శాశ్వతంగా బంధించి ఆ క్షణంలోని భావోద్వేగాన్ని, సంఘటనను, చరిత్రను భావితరాలకు అందించే అద్భుతమైన కళ ఫొటోగ్రఫీ అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో తొలుత జిల్లా కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను, సమాచార, పౌర సంబంధాల శాఖ జోన్ – 2 ఆర్జేడీ పి.తిమ్మప్ప, జిల్లాస్థాయి ఫొటోగ్రఫీ పోటీల జ్యూరీ సభ్యులు టీఎస్ రెడ్డి (ఎఫ్ఆర్పీఎస్), సీహెచ్ విజయభాస్కరరావు (ఏఆర్పీఎస్), కె.రవికుమార్ తదితరులతో కలిసి ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని.. ఫొటోగ్రఫీ అనేది క్షణాలను చిత్రాలుగా మలిచి, జ్ఞాపకాలను పదిలపరిచి, మాటలకు అందని కథలను ప్రపంచానికి చెప్పగల శక్తివంతమైన మాధ్యమం అని పేర్కొన్నారు. ఒక మంచి ఛాయాచిత్రం ఒక సంఘటనను సరైన విధంగా నిక్షిప్తం చేసి.. సమాజంలోని భావోద్వేగాలను, సంస్కృతిని, అభివృద్ధిని, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న ముఖ్యమైన సంఘటనలను ప్రజలకు చేరవేయడంలో ఫొటో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ఫొటో జర్నలిస్టుల్లోని ప్రతిభను ప్రోత్స హించి, గుర్తించి, సత్కరించేందుకు ఏటా జిల్లాస్థాయిలో ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహిస్తున్నామని.. భవిష్యత్తులో వీడియో జర్నలిస్టులు, అమెచ్యూర్ ఫొటోగ్రాఫర్లను కూడా వీటిలో భాగస్వామ్యం చేస్తామన్నారు. ఈ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఆర్డీవో వెన్నెల శ్రీను మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు సంస్కృతి, కళలు, వారసత్వానికి కూడా ప్రాధాన్యమిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ ఫొటోగ్రాఫర్ల ప్రతిభను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఐఅండ్ పీఆర్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ పి.తిమ్మప్ప మాట్లాడుతూ జర్నలిస్టులు అక్షర సైనికులు అయితే ఫొటోగ్రాఫర్లు దృశ్య సైనికులు అని.. ఒక ఘటనను శాశ్వత జ్ఞాపకంగా పొందుపరిచే అద్భుత కళ ఫొటోగ్రఫీ అని పేర్కొన్నారు. ఫొటో జర్నలిస్టులు సమ దృష్టితో తీసే ఫొటోలు సామాజిక బాధ్యతకు ప్రతిరూపాలుగా నిలుస్తాయని, ఓ గొప్ప మార్పునకు, అభివృద్ధికి దోహదపడతాయని తిమ్మప్ప అన్నారు. ప్రముఖ ఫొటోగ్రాఫర్ టీఎస్ రెడ్డి, సీనియర్ ఫొటోగ్రాఫర్ విజయభాస్కరరావు తదితరులు ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు ఫొటోగ్రాఫర్ల తరఫున కలెక్టర్ లక్ష్మీశకు ధన్యవాదాలు తెలియజేశారు.

**27 మంది విజేతలకు నగదు బహుమతులు:** ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, వారసత్వం, పర్యాటకం, యువత, పీ4, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం, ఉత్తమ న్యూస్ పిక్చర్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించగా... మొత్తం 221 ఛాయాచిత్రాల ఎంట్రీలుగా రాగా.. 27 ఉత్తమ ఛాయాచిత్రాలను జ్యూరీ సభ్యులు ఎంపిక చేశారు. వీరికి కలెక్టర్ లక్ష్మీశ అతిథులతో కలిసి నగదు బహుమతులు, ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. కేటగిరీ 1 ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, వారసత్వం, పర్యాటకంలో ప్రథమ బహుమతి వైవీ సత్యనారాయణ, ద్వితీయ బహుమతి ఎన్.కిశోర్, తృతీయ బహుమతి ఎం.ప్రశాంత్ సాధించగా యు.దుర్గారావు, పి.ప్రసాద్, వైవీ ఆనంద్, ఆర్వీ అప్పారావు, కె.తిరుపతయ్య, కేబీ నవీన్‌లు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. కేటగిరీ 2 యువత, పీ4, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమంలో ప్రథమ బహుమతి జీఎన్ రావు, ద్వితీయ బహుమతి సీహెచ్ నారాయణరావు, తృతీయ బహుమతి ఎస్ఎస్ విజయబాబులు సాధించగా సీహెచ్ మస్తాన్, మణికంఠ, సీహెచ్ నారాయణరావు, బి.సతీష్ కుమార్, రాజేష్, బి.మరిడయ్యలు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. అదేవిధంగా కేటగిరీ 3 ఉత్తమ న్యూస్‌పిక్చర్‌లో కేవీఎస్ గిరి, ద్వితీయ బహుమతి ఎ.రాజేంద్రప్రసాద్, తృతీయ బహుమతి దుర్గాప్రసాద్ సాధించగా ఎ.రామచంద్రరావు, కె.చక్రపాణి, జి.మహేష్, బి.మరిడయ్య, ఎం.సంపత్ కుమార్, ఎస్.లక్ష్మీపవన్ ప్రోత్సాహక బహుమతులను అందుకున్నారు. ఫొటోగ్రఫీ పోటీల్లో బహుమతులు పొందిన ఛాయాచిత్రాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనతో పాటు, సీనియర్ ఫొటోగ్రాఫర్ పొట్లూరి ప్రసాద్ దశాబ్దాలుగా విశేష కృషితో సేకరించిన అరుదైన, వివిధ రకాల కెమెరాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో డీఐపీఆర్వో కేవీ రమణరావు, డీపీఆర్వో ఎన్.నాగేశ్వరరావు, డివిజనల్ పీఆర్వో కె.రవి, ఫొటోగ్రఫీ పోటీల సమన్వయకర్త వీవీ ప్రసాద్, వీఎంసీ పీఆర్వో డా. రజియా షబీనా, సహాయ సమాచార ఇంజనీర్ కె.ధనుంజయరాజు, ఏవీఎస్ బి.బాలాజీ, ఫొటో జర్నలిస్టులు, స్టూడియో ఫొటోగ్రాఫర్లు, ఔత్సాహక ఫొటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## 35వ డివిజన్ లో దత్తు ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించిన తోట సుధీర్ , తలాటం సత్య



**కాకినాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** కాకినాడ నగర పాలక సంస్థ పరిధిలోని 35వ డివిజన్ పరిధిలోని నూకాలమ్మ గుడి వీధిలో జనసేన పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుదీర్, కౌడ చైర్మన్ తలాటం సత్య, డివిజన్ ఇంచార్జి మనోహర్ గుప్త తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో జనసేన పార్టీ జెండాను వారు ఆవిష్కరించారు. 35వ డివిజన్ ప్రజలకు జనసేన పార్టీని మరింత చేరువ చేయడానికి, ప్రజల సమస్యలపై నిరంతరం అందుబాటులో ఉంటామన్నారు. వార్డు ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.జరగనున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో జనసేన పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు.పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో 35వ డివిజన్ జనసేన నాయకులు మంగం నాగార్జున,కాసా మురళి,దంగేటి మణికంఠ,మునస శ్రీను,పెంటా రవి,35వ డివిజన్ స్థానికులు సాలిపేట విగ్నేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గోకరకొండ చిట్టిబాబు,పసుపులేటి వెంకటేశ్వరరావు, నాదెండ్ల నరసింహం, ప్రతాప్ శేఖర్ రాజు, శ్రీ నూకాలమ్మ ఆలయ చైర్మన్ తలాటం నాని,చిన్న శోభనాద్రి సత్రం చైర్మన్ అట్ల సత్యనారాయణ, సీనియర్ జనసేన నాయకులు వి వి. స్వామి,ఆకుల ప్రవీణ్,అడబాల రాజేంద్ర, కోటేశ్వరరావు, మాలతి,హైమావతి,రామిరెడ్డి నగేష్,పార్టీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్,దుగ్గన బాబ్జి, అరిగెల శివాజీ, శ్రీమన్నారాయణ, శిరీష,దేవి,సోనీ, అడబాల సౌజన్య భారీఎత్తున వీర మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో కికు చిరంజీవి చిత్ర యూనిట్ సందడి






**విజయవాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** విజయవాడ నగరంలో 'కికు చిరంజీవి' చిత్ర బృందం సందడి చేసింది. చిత్ర ప్రమోషన్‌లో భాగంగా కృష్ణలంక రాణిగారితోటలోని ఓ హోటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో కికు యనమల మాట్లాడుతూ 'కికు చిరంజీవి' అందమైన ప్రేమకథతో కూడిన ఉత్కంఠభరితమైన మనుగడ కథాంశంతో రూపొందిన చిత్రమని తెలిపారు. ఇప్పటికే విడుదలైన చిత్ర పరిచయ దృశ్యాలు, ప్రచార చిత్రాలు, పాటలకు మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ నెల 28న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని, ప్రేక్షకులు వీక్షించి విజయవంతం చేయాలని కోరారు. సీనియర్ నటి ఈశ్వరీరావు, సీనియర్ నటుడు తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటించారని తెలిపారు. సీనియర్ నటుల నుంచి క్రమశిక్షణతో పాటు నటనలో ఎన్నో మెలకువలు నేర్చుకున్నానన్నారు. దర్శకుడు శుభసాయి వెంకట్ ప్రతి సన్నివేశాన్ని ఉత్కంఠభరితంగా తెరకెక్కించారని, యువతకు సంబంధించిన పలు అంశాలతో పాటు ఆసక్తికరమైన థ్రిల్లర్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని చెప్పారు. చిత్ర నిర్మాత దీప్తి నడిమింటి మాట్లాడుతూ నూతన నటీనటులతో 'కికు చిరంజీవి' చిత్రాన్ని నిర్మించామని తెలిపారు. చిత్ర ప్రచార చిత్రానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. హీరో కోసం పలువురు వెతకడం, అతడిపై వరుస హత్యాయత్నాలు జరగడం, ఎన్ని ప్రమాదాలు ఎదురైనా హీరో ప్రాణాలతో బయటపడటం వంటి సన్నివేశాలు ఆసక్తికరంగా ఉంటాయని చెప్పారు. తన కుమారుడి కోసం తల్లి పడే తపన, ప్రేమించిన యువతితో పెళ్లి, హీరో పాత్రలోని విభిన్న కోణాలను దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారని తెలిపారు. ఆగస్టు 28న చిత్రం థియేటర్లలో విడుదల కానుందని, కుటుంబ సమేతంగా ప్రేక్షకులు వీక్షించి విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో కార్యనిర్వాహక నిర్మాత యష్ మిట్టల్ పాల్గొన్నారు.

## స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహం ఏర్పాటుకు భూమి పూజా చేసిన అభిమానులు...



**కృత్తివెన్ను,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం లోని ఎండపల్లి గ్రామంలో స్వర్గీయ మహా నేత బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం జైలు గోడల మధ్య నుండి ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచిన నాయకులు సీఎం, పీఎం కాకుండ దేశంలో 2వ అత్యధిక విగ్రహాలు కలిగిన నాయకులు విజయవాడ దివంగత మాజీ శాసన సభ్యులు వంగవీటి మోహన రంగా నూతన విగ్రహం ఏర్పాటుకు ఆయన అభిమానులు బుధవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను మండల సీనియర్ టీడీపీ నాయకులు పిన్నెంటి రత్తయ్య, పి ఏ సి ఎస్ చైర్మన్ జనసేన నాయకులు కూనసాని నాగబాబు అశోక చక్రవర్తి ముత్యాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.......

## దళవాయి రమాదేవికి ఎమ్మెల్సీ పదవి.. వడ్డెర్ల హర్షం

### సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**అనంతపురం,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** దళవాయి రమాదేవికి ఎమ్మెల్సీ పదవి దక్కిన సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఆమె స్వగృహంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. శ్రీ వెంకటరమణ స్వామి బోర్వెల్స్ అసోసియేషన్ అధ్యక్షులు దళవాయి పెద్ద మారెప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇందుకూరుపల్లి ఉత్తన్న, సీనియర్ నాయకులు వలిపి గంగులప్ప, ఉపాధ్యక్షులు గంగరాజు, గోగుల రామాంజనేయులు, కళ్యాణదుర్గం వడ్డెర సంఘం అధ్యక్షులు నాగరాజు, సెట్టూరు గంగాధర్, ముదిగళ్ళు శ్రీనివాసులు, పాల్వాయి అనిల్, సీరిపికొట్టాలు శ్రీనివాసులు, పల్లపు రామమోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళవాయి రమాదేవికి ఎమ్మెల్సీ పదవి కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. చట్టసభల్లో వడ్డెర్ల సమస్యలను బలంగా వినిపిస్తూ సామాజిక వర్గ అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## ప్రజా ప్రతినిధులు అధికారులు అనుభవాలే నా విజయానికి కారణం

● రాజకీయాల్లోకి రావడం ఎంపీపీని కావడం ఇదొక మిరాకిల్ ● ఎంపీటీసీల సహకారం,అధికారుల సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేశా ● కాలమే అన్నీ నేర్పింది... ● నా భర్త,నా కుటుంబ సభ్యుల సపోర్టుతో ఐదేళ్ల పాలనను విజవంతంగా ముగించాను ● నా పుట్టినరోజున ఎంపీపీగా ప్రమాణం చేయడం హ్యాపీ మూమెంట్ గా భావిస్తున్నాను ● భావోద్వేగా ప్రసంగంలో ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ కంటి నుంచి ఆనందభాష్పాలు ● చివరి సర్వసభ్య సమావేశంలో తమ అనుభ వాలను పంచుకున్న ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ ● ఎంపీటీసీ లను ఘనంగా సన్మానించిన ఎంపీపీ వేములకొండ




**జి.కొండూరు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** ప్రజా ప్రతినిధులు అధికారులు అనుభవాలే నా విజయానికి కారణం,ఎంపీటీసీల సహకారం, అధికారుల సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేశానని ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ అన్నారు.స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ మాట్లాడుతూ ఆర్ డబ్ల్యు ఎస్ వర్కుల విషయంలో ఆ శాఖ డిఈఈ తో తలనొప్పిగా ఉందని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇలాగైతే ఎలా అని ఏఈ నవీన్ కుమార్ ని ప్రశ్నించారు. సమావేశంలో ముందుగా వివిధ శాఖ ల అధికారులతో రివ్యూ నిర్వహించా రు.ఎంఈఓ-2 వీరాస్వామి మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 3096 మంది విద్యార్థులు ఉన్నారని, బడికి పిలుస్తుంది కార్యక్రమం ద్వారా 162 మందిని అదనంగా పాఠశాలల్లో జాయిన్ చేయడం జరిగిందని తెలిపారు.తల్లికి వందనం పథకం కింద మొత్తం 8074 మంది విద్యార్థుల వివరాలు అప్డేట్ చేయడం జరిగిందని తెలిపారు. అయితే ఒకటవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థుల వివరాలు అప్డేట్ చేయాల్సి ఉందని తెలిపారు.



రెండు ప్రభుత్వాలలో పనిచేశా.అధికారులు సీనియర్ ప్రజాప్రతినిధుల అనుభవాలే నా...ఈ విజయానికి కారణం.ఉన్నత విద్యను అభ్యసించి నప్పటికీ రాజకీయాలు గానీ,సాఫ్ట్వేర్ రంగం అంటే నాకు ఇష్టం ఉండేది కాదు.నా రాజకీయ జీవితం ఒక మిరాకిల్...! కాలమే నాకు అన్ని నేర్పింది.నా భర్త వేములకొండ తిరుపతిరావు, నా కుటుంబ సభ్యులు సపోర్టుతో ధైర్యంగా ముందుకు వెళ్ళగలిగాను.సీనియర్ సభ్యుల నుంచి చాలా నేర్చుకున్నాను.నా పుట్టినరోజున ఎంపీపీగా ప్రమాణం చేయడం హ్యాపీ మూమెంట్ గా భావి స్తున్నాను.అధికారులు ప్రజాప్రతినిధుల సమిష్టి కృషితో జి.కొండూరు మండలాన్ని అభివృద్ధికి శక్తికి మించి కృషి చేశాం.మండల ప్రజలకు నేను శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానంటూ.... ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం పరిషత్ అధ్యక్షురాలు వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ బుధవారం నిర్వహించిన తన చివరి సర్వసభ్య సమావేశం సందర్భంగా భావోద్వేగా ప్రసంగంలో ఆమె కంటి నుంచి ఆనందభాష్పాలు వచ్చాయి...

**ప్రయివేట్ స్కూల్స్ లో అధిక ఫీజుల వసూళ్ల సంగతేంటి..?..** ప్రయివేట్ స్కూల్స్ యాజమాన్యాలు అధిక ఫీజుల వసూళ్ల సంగతేంటని,ప్రయివేట్ స్కూల్స్ లో పనిచేసే టీచర్స్ వివరాలు ఆన్లైన్ లో ఒక పేరు ఉంటే స్కూల్స్ లో బోధించే వారు వేరే ఉంటున్నారని, ఇలా అర్హత లేని బోధన సిబ్బందితో విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందని, దీనిపై అధికారులు ఎందుకు పట్టించుకోవ డంలేదని జి.కొండూరు ఎంపీటీసీ సభ్యురాలు ప్రశ్నించారు.

**చెవుటూరులో అనుమతి లేకుండా విగ్రహం పెడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు..?..** చెవుటూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల పక్కన ఆర్ అండ్ బి రోడ్డుకు ఆనుకొని విగ్రహం పెడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని వైస్ ఎంపీపీ పుప్పాల సుబ్బారావు ప్రశ్నించారు. పిజిఆర్ఎస్ లో కూడా కంప్లైంట్ చేయడం జరిగిందని, ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.

**ఏడు సొసైటీలో 297 మెట్రిక్ టన్నుల యూరియా ఉంది :** మండల వ్యాప్తంగా ఏడు పిఏసిఎస్ లలో 297 టన్నుల యూరియా సిద్ధంగా ఉందని మండల వ్యవసాయ అధికారి సూరిబాబు సభ్యులకు తెలిపారు. అలాగే ఇరిగేషన్ ఏఈ రాజేష్ మాట్లాడుతూ మండలంలో 38 చెరువులలో 20 20 చెరువులు 100 ఎకరాలకు పైగా విస్తీర్ణం కలిగి ఉన్నాయని తెలిపారు.ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు సిడిపిఓ కె.పుష్పలత మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 61 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. మిషన్ వాత్సల్య పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు అయితే ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే పిల్లలు గవర్నమెంట్ స్కూల్లో చదువుతూ ఉండాలని తెలిపారు. ఏపీవో భాస్కర్ మాట్లాడుతూ వి బి జి రామ్ జి 1పథకం కింద 33 760 పని దినాలు కూలీలకు కల్పించడం జరిగిందని, మొత్తం రూ.90 లక్షల వరకు వేతనాలు రూపంలో చెల్లించామన్నారు.

**ఆర్ టి సి బస్సులు ఆపడం లేదు:** బస్టాప్ లలో బస్సులు ఆపడం లేదని మహిళా ఎంపీటీసీ లు ఆరోపించారు. విజయవాడ బస్టాండ్లో రాత్రి 9:30 నుంచి 10:30 వరకు మధ్యలో బస్సు ఉండటం లేదని, దీనివల్ల ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు.

**రీ సర్వే తప్పులు తడకగా ఉంది:** డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్ మాట్లాడే క్రమంలో ఎంపీటీసీ సభ్యులు రీ సర్వేలో అన్ని తప్పులేనని అవి ఎప్పుడు సరి చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. చాలామందికి భూమిలో తక్కువ చూపించడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సర్వసభ్య సమావేశానికి తహశీల్దార్ ఎందుకు రావడంలేదని సభ్యులు ప్రశ్నించారు.ఫిషరీస్ అధికారి (ఎఫ్డిఓ) తేజస్విని మాట్లాడుతూ ఆక్వా సాగు రైతులకు ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీ కల్పిస్తుందని, అయితే తప్పకుండా లైసెన్సు ఉండాలని తెలిపారు. మరోవైపు మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి పలు శాఖ అధికారులు గైర్హాజర్ కావడంతో సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

**ఎంపిటిసి లు, అధికారులను ఘనంగా సన్మానించిన ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ ..** ఎంపిటిసి ల ఐదేళ్ల పదవీకాలం ముగుస్తున్న వేళ వారికి ఈ సర్వసభ్య సమావేశం ఆఖరిది కావడంతో ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ ఎంపిటిసి సభ్యులను ఘనంగా సన్మానించారు.పూల దండలు, శాలువ కప్పి షీల్డ్ బహుకరించారు.అనంతరం ఎంపీటీసీలు ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మను ఘనంగా సన్మానించి షీల్డ్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, మండల గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188